## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం






JANASAMUDRAM.COM


సంపుటి:04 | సంచిక:338 | శనివారం జూలై 11, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## కువైట్‌లో జులై 19 వరకు పాస్‌పోర్ట్, వీసా సేవలు నిలిపివేత



2లో

## పేపర్లు గాల్లోకి విసిరిన పిటిషనర్.. సుప్రీంకోర్టులో అనూహ్య ఘటన!



2లో

## పోలీసులను నమ్మితే.. నాపైనే నిందలేశారు: 'కరూర్' ఘటనపై విజయ్



కరూర్ తొక్కిసలాట ఘటన కచ్చితంగా రాజకీయ కుట్రేనని తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ అన్నారు. ఆ ర్యాలీకి ఎక్కువ మంది వచ్చారని తెలిసినా.. నాడు పోలీసులు దాన్ని ఎందుకు మధ్యలోనే రద్దు చేయలేదని ప్రశ్నించారు. తాను పోలీసులను నమ్మితే.. మరణాలకు తననే నిందించారని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం హోదాలో తొలిసారి కరూర్‌లో పర్యటించిన విజయ్ నాటి ఘటనను గుర్తుచేసుకుంటూ ఒకింత భావోద్వేగానికి గురయ్యారు. పేజి 2లో ▶

## ఖరీఫ్‌కు సమృద్ధిగా ఎరువుల నిల్వలు



- రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు
- రాష్ట్రవ్యాప్తంగా ఎరువుల సరఫరా
- మార్క్‌ఫెడ్ గోదాముల్లో బఫర్ స్టాక్
- ఎరువుల కొరత లేదు
- అసత్య ప్రచారాలను నమ్మవద్దు

2లో

## ఎన్ఐఏ కేసుల విచారణకు ప్రత్యేక కోర్టు



- విశాఖపట్నంలో ప్రత్యేక కోర్టు ఏర్పాటు
- మంత్రివర్గ సమావేశంలో కీలక ఆమోదం
- హైకోర్టులో కొత్త రిజిస్ట్రార్ పోస్టు సృష్టి
- మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి
- పెండింగ్ కేసుల వేగవంతమైన పరిష్కారం

2లో

## సోషల్ మీడియా దుర్వినియోగంపై కఠిన చట్టం

- ఏపీ క్యాబినెట్ కీలక నిర్ణయాలు
- అమరావతి భూ యజమానులకు పెరిగిన యాన్యుటీ
- ఐటీఐ-జేఈఈ, నీట్ కోసం ప్రత్యేక గురుకులాలు
- విశాఖపట్నంలో ఎన్ఐఏ కేసుల ప్రత్యేక కోర్టు
- రాయితీ ధరలపై పరిశ్రమలకు భూముల కేటాయింపు
- పర్యాటక రంగ అభివృద్ధికి భారీ ప్రోత్సాహకాలు
- ఆప్ మార్క్‌ఫెడ్‌కు రూ.1800 కోట్ల రుణ అనుమతి
- వివిధ జిల్లాల్లో టీడీపీ కార్యాలయాలకు లీజు భూములు






**అమరావతి, జూలై 10 (సదా మీకోసం) :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన 1389వ క్యాబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సమావేశ వివరాలను సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి మీడియాకు వివరించారు. సోషల్ మీడియా దుర్వినియోగాన్ని అరికట్టేందుకు, మహిళలు, బాలికలపై సైబర్ వేధింపుల నివారణకు రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక రెస్పాన్స్ సెల్, స్టేట్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

**అత్యాధునిక డిజిటల్ ఫోరెన్సిక్ సాంకేతికత**

అసత్య ప్రచారాలు, వ్యక్తిత్వ హననానికి పాల్పడే సోషల్ మీడియా హ్యాండిళ్లను గుర్తించేందుకు అత్యాధునిక డిజిటల్ ఫోరెన్సిక్ సాంకేతికతను వినియోగిస్తామని మంత్రి తెలిపారు. పోలీస్ స్టేషన్ అధికారులకు ప్రత్యేక శిక్షణతో పాటు సైబర్ నేరాల దర్యాప్తు కోసం ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్లను నియమించనున్నారు. భావ ప్రకటన స్వేచ్ఛను గౌరవిస్తూనే, మహిళల గౌరవానికి భంగం కలిగించే చర్యలపై కఠిన చట్టాలు తెస్తామని స్పష్టం చేశారు.

**అమరావతి రైతులకు వరాలు**

రాజధాని ల్యాండ్ పూలింగ్ భూ యజమానులకు చెల్లించే వార్షిక యాన్యుటీని పెంచుతూ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మెట్ట భూములకు ఎకరానికి రూ.30 వేల నుంచి రూ.40 వేలకు, జరీబు భూములకు రూ.50 వేల నుంచి రూ.60 వేలకు పెంచారు. అలాగే ప్రాజెక్ట్ నిర్వాసిత కుటుంబాల జీవన భృతిని నెలకు రూ.5 వేల నుంచి రూ.10 వేలకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఏడు గ్రామాల్లో రుణమాఫీ పథకం అమలు చేయనున్నారు.

**ఉచిత జాతీయ స్థాయి కోచింగ్**

సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఐటీఐ-జేఈఈ, నీట్ ప్రవేశ పరీక్షల కోసం విద్యార్థులకు ఉచిత ఇంటెన్సివ్ రెసిడెన్షియల్ కోచింగ్ ఇవ్వనున్నారు. ఇందుకోసం విశాఖపట్నం మేగాద్రిగడ్డ, గుంటూరు తాడికొండ, నెల్లూరు కోటలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకులం పేరిట మూడు సెంటర్స్ ఆఫ్ ఎ?సలెన్స్ కేంద్రాలను ఏర్పాటు చేసే ప్రతిపాదనకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది.

పేజి 2లో ▶

## జడ శ్రావణ్‌కు అంత డబ్బెలా వచ్చింది?: మంత్రి కందుల దుర్గేశ్



- యూట్యూబర్ బచ్చలకూరి జోసెఫ్ (రావణ్) వెనుక వైకాపా ఉందని ఆరోపణ.
- జోసెఫ్ స్నేహితుడు గగన్ జగన్‌ను కలిశారని మంత్రి వ్యాఖ్య.
- జోసెఫ్‌కు సాయం చేయాలని దేవినేని అవినాశ్‌కు జగన్ సూచించారని ఆరోపణ.

అమరావతి: యూట్యూబర్ బచ్చలకూరి జోసెఫ్ అలియాస్ రావణ్ వెనుక వైకాపా ఉందని ఏపీ మంత్రి కందుల దుర్గేశ్ అన్నారు. జోసెఫ్ స్నేహితుడు గగన్ ఇవాళ వైకాపా అధ్యక్షుడు జగన్‌ను కలిశారని చెప్పారు. రావణ్‌కు సాయం చేయాలని వైకాపా నేత దేవినేని అవినాశ్‌కు జగన్ సూచించారన్నారు. జడ శ్రావణ్‌కుమార్ వెనుక కూడా ఆ పార్టీ ఉందన్నారు.
"క్రైస్తవులను రెచ్చగొట్టి మతకలహాలు సృష్టించాలని వీరంతా చూస్తున్నారు. ఏలూరు సభలో డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌ను లక్ష్యంగా చేసుకుని మాట్లాడారు. హిందూ దేవుళ్లను కించపరిచేలా జోసెఫ్ మాట్లాడాడు. నాస్తికులైతే ఏ దేవుడినీ నమ్మరు.. కానీ కొందరినే నమ్ముతానని అతడు అన్నాడు. తాడేపల్లి ప్యాలెస్ నుంచి కుట్ర జరుగుతోంది. రూ.25 కోట్లు ఖర్చు పెట్టానన్న జడ శ్రావణ్‌కు అంత డబ్బెలా వచ్చింది?జోసెఫ్, ప్రకాశ్‌రాజ్, జడ శ్రావణ్‌కు వైకాపా నుంచి సాయం అందుతోంది. కూటమి బంధాన్ని దెబ్బతీయడమే వారందరి లక్ష్యం" అని కందుల దుర్గేశ్ అన్నారు.

## ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి మంత్రి నారా లోకేశ్




- కొరియా పరిశ్రమలకు ఐటీ మంత్రి ఆహ్వానం
- సియోల్‌లో ప్రత్యేక ఇంటరాక్టివ్ సెషన్
- పెట్టుబడులకు ఏపీ అత్యంత ఆకర్షణీయం
- నవంబర్‌లో సీఐఐ భాగస్వామ్య సదస్సు
- పారదర్శక పర్యావరణ వ్యవస్థకు కట్టుబడి ఉన్నాం

**సియోల్ (అమరావతి), జూలై 10 (సదా మీకోసం) :** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రయాణంలో భాగస్వాములు కావాలని దక్షిణ కొరియా పరిశ్రమలను రాష్ట్ర ఐటీ, హెచ్ఆర్‌డి మంత్రి నారా లోకేశ్ ఆహ్వానించారు. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (ఐ××), ఏపీ ప్రభుత్వ భాగస్వామ్యంతో సియోల్‌లో నిర్వహించిన ప్రత్యేక ఇంటరాక్టివ్ సెషన్ మరియు 31వ సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్ కొరియా రోడ్‌షోలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెండు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడుల అవకాశాలపై చర్చించారు.

**పెట్టుబడుల గమ్యస్థానం**

పారిశ్రామిక వృద్ధి, పెట్టుబడుల సౌలభ్యం, సాంకేతికత ఆధారిత పాలన మరియు ఉద్యోగ కల్పనపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఎలక్ట్రానిక్స్, ఐటీ, సెమీకండక్టర్లు, ఆటోమొబైల్స్, పునరుత్పాదక ఇంధనం, ఓడరేవులు మరియు లాజిస్టిక్స్ రంగాలలో పెట్టుబడులకు ఏపీ అత్యంత ఆకర్షణీయమైన గమ్యస్థానంగా నిలిచిందని పేర్కొన్నారు. పెట్టుబడిదారుల కోసం పారదర్శకమైన పర్యావరణ వ్యవస్థను అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు.

2లో

## రేవంత్.. భద్రాద్రి రాముడి సాక్షిగా ఇచ్చిన సంపూర్ణ రుణమాఫీ హామీ ఏమైంది?:

హైదరాబాద్: ఖమ్మం జిల్లాలో నిర్వహించిన రైతు ఆశీర్వాద సభలో సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి హరీశ్‌రావు స్పందించారు. మాట తప్పడం, పార్టీలు మారడం రేవంత్‌రెడ్డి సంస్కృతి అని.. తనది కాదని విమర్శించారు. తమ ఇద్దరి రాజకీయ చరిత్రే దీనికి నిదర్శనమన్నారు.
"రేవంత్‌రెడ్డిలా ఒట్టు వేసి ఓ మాట.. వేయకుండా ఓ మాట చెప్పను. భద్రాద్రి రాముడి సాక్షిగా సంపూర్ణ రుణమాఫీ చేస్తానన్న హామీ ఏమైంది? రాష్ట్రం సంగతి పక్కన పెట్టండి.. కనీసం ఖమ్మం జిల్లాలోనైనా రుణమాఫీ చేశారా? ఎందుకంత ఆవేశం, అసహనంతో రగిలిపోతున్నారు



రేవంత్‌రెడ్డి?కన్నెపల్లి నుంచి నీళ్లు లిఫ్ట్ చేయలేని చేతగానితనాన్ని అబద్ధాలతో కవర్ చేస్తున్నారు. బీఆర్ఎస్‌పై రాజకీయంగా పోరాడండి.. రైతులపై కక్ష తీర్చుకోవద్దు. అన్నదాతల శాపం నుంచి ఈ ప్రభుత్వం తప్పించుకోలేదు" అని హరీశ్‌రావు అన్నారు.

## డిపెండెంట్ ఉద్యోగాలపై పోరాటం ఆగదు

- 20నుంచి చేపట్టబోయే దీక్ష యధాతథం
- మణుగూరు పర్యటనలో కవిత స్పష్టీకరణ



2లో

## ఆయిల్ పామ్ సాగుతో కోతుల బెడద ఉండదు

- ప్రతి గ్రామంలో కనీసం వంద ఎకరాల్లో సాగు చేయాలి
- రైతులకు మంత్రి పొన్నం ప్రభాకర్ సూచన




2లో

# సంపాదకీయం

## 'సంఘ్'లో ఆ ధర్మాగ్రహం ఏదీ?

సంఘ్ పరివార్ అగ్ర నాయకుడు ఒకరితో నా మొట్టమొదటి ముఖాముఖీ సంభాషణ 1989లో జరిగింది. దివంగత అశోక్ సింఘాల్ (నాడు విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు) పాల్గొంటున్న విలేఖర్ల సమావేశానికి నన్ను పంపించారు. రామ జన్మభూమి ఉద్యమం దేశాన్ని ఊపేస్తున్న రోజులవి. రామశిల పూజా కార్యక్రమం ద్వారా రామ భక్తులను వీహెచ్‌పీ సంఘటితం చేస్తోంది. అయోధ్యలో రామాలయ నిర్మాణానికి 'పవిత్ర' ఇటుకలు, విరాళాలు ఇవ్వాలని దేశ ప్రజలకు వీహెచ్‌పీ ప్రభావశీలంగా విజ్ఞప్తి చేసింది.

అయోధ్యలో ఆలయ నిర్మాణానికై ప్రజల నుంచి సేకరిస్తున్న విరాళాలకు లెక్కలు సరిగ్గా నిర్వహిస్తున్నారా? అని ఆ పత్రికా గోష్ఠిలో సింఘాల్‌ను ప్రశ్నించాను. నా ప్రశ్నకు ఆయన వెన్వెంటనే తీవ్రంగా ప్రతిస్పందించారు. 'ఇదేమి ప్రశ్న' అని ఆయన తీక్షణ స్వరంతో నన్ను తిరిగి ప్రశ్నించారు. 'కోట్లాది హిందువుల మనోభావాలతో మేము ఆటలాడుతున్నామని మీరు భావిస్తున్నారా?' అని సింఘాల్ అన్నారు. ఆయన మాటల్లో ఆగ్రహమే కాదు, మనస్తాపమూ ధ్వనించింది. మత విశ్వాసాలను అడ్డుపెట్టుకుని తాము ఎటువంటి తప్పూ చేయబోమని, హిందువుల శ్రీరామ భక్తిని తాము నిష్కామంగా గౌరవిస్తామన్న భావోధృతి సింఘాల్ ప్రతిస్పందనలో ఉన్నది. ఈ కారణంగానే ఇంచుమించు నాలుగు దశాబ్దాలుగా ఆ మాటామంతీ నా మనసులో నిలిచిపోయింది. 1989లో ఏ ప్రశ్న అయితే సింఘాల్ ధర్మాగ్రహానికి కారణమయిందో ఇప్పుడు అదే ప్రశ్నను రామాలయ సంరక్షకులకు సంధిస్తున్నారు.

అపారంగా వచ్చిన విరాళాలకు సరైన లెక్కలు చూపుతారా? వాటి వినియోగంపై కట్టుదిట్టమైన పర్యవేక్షణ ఉన్నదా? కోట్లాది భక్తుల విశ్వాసం, విరాళాల ఆలంబనతో నిర్మాణమైన ఆలయంలో నిధుల చోరీ, దుర్వినియోగం ఎలా జరిగింది? ఈ ప్రశ్నాస్త్రాలకు గురవుతున్న వ్యక్తి శ్రీరామ జన్మభూమి తీర్థ్ క్షేత్ర ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్‌రాయ్. విరాళాల బాగోతం రచ్చకెక్కడంతో ఆ బాధ్యతల నుంచి వైదొలగాల్సిన అగత్యం ఆయనకు ఏర్పడింది. అశోక్ సింఘాల్ సన్నిహిత సహచరుడు అయిన చంపత్‌రాయ్ జీవితం వీహెచ్‌పీతో ముడివడి ఉంది. రామ్ మందిర్ ఉద్యమానికి అంకితమైన వ్యక్తిగా ప్రజల నుంచి గౌరవాదరాలు పొందుతున్న సదాచారి ఆయన. రాయ్ వ్యక్తిగతంగా నిరాడంబరుడు, నిజాయితీపరుడు అని ఆయనతో పరిచయమున్నవారందరూ చెబుతారు. అయితే వ్యక్తిగత సత్ప్రవర్తన సంస్థాగత సామర్థ్యానికి ప్రత్యామ్నాయం కాదు. భారీ నిధులను సక్రమంగా నిర్వహించేందుకు వ్యక్తిగత నిజాయితీ మాత్రమే సరిపోదు. ప్రజలు సమకూర్చిన నిధులు సురక్షితంగా సద్వినియోగమవ్వాలంటే వాటి లెక్కలు సక్రమంగా ఉండాలి.వాటి నిర్వహణ వృత్తి నైపుణ్యాలతో జరగాలి, మరీ ముఖ్యంగా ఆ నిధులపై కఠినమైన పర్యవేక్షణ ఉండితీరాలి. వీటిలో ఏ మాత్రం లోటుపాట్లు ఉన్నా పర్యవసానాలు కేవలం పాలనా పరమైన పొరపాట్లకే పరిమితం కాకుండా నేరపూరిత నిర్లక్ష్యంగా పరిణమిస్తాయి. కోట్లాది భక్తుల నమ్మకాలకు ద్రోహం చేయటం కిందకు వస్తాయి. అయోధ్యలో రామాలయ నిర్మాణానికి ప్రజలు ఇచ్చిన వందల కోట్ల రూపాయల నిధులు ఆలయ ప్రాంగణంలోనే తస్కరణకు గురికావడం భక్తులకు నమ్మక ద్రోహం చేయడమే కాదూ? ఇదిగో ఈ కారణంగానే అయోధ్య అవినీతి సంఘ్ పరివార్‌కు ఒక కళంకమయింది.

## డిపెండెంట్ ఉద్యోగాలపై పోరాటం ఆగదు

మొదటిపేజీ తరువాయి

భద్రాద్రి కొత్తగూడెం,జూలై10: సింగరేణి డిపెండెంట్ ఉద్యోగాల విషయంలో పోరాటం సాగుతుందని తెలంగాణ రక్షణ సేన టీఆర్‌ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. 20వ తేదీ లోపు డిపెండెంట్ ఉద్యోగాలపై ప్రభుత్వం స్పష్టత ఇస్తే దీక్ష విరమణ చేస్తామని చెప్పారు. ప్రభుత్వం హామీ ఇవ్వకుంటే గాంధేయ మార్గంలో నిరాహార దీక్ష చేయనున్నట్లు కవిత ప్రకటించారు. శుక్రవారం ఆమె మణుగూరులో పర్యటించారు. రెండో విడత 'బాయిబాట' రెండో రోజు పర్యటనలో భాగంగా మణుగూరు సింగరేణి పీకే ఓసీపీ-2 ను సందర్శించారు. ఫస్ట్ షిఫ్ట్ కార్మికులతో మాట్లాడేందుకు కవిత ప్రయత్నించగా.. పోలీసులు అడ్డుకున్నారు. దీంతో అక్కడ వాగ్వివాదం చోటు చేసుకుంది. అనంతరం కవితను సింగరేణి అధికారులు అనుమతించడంతో కార్మికులతో మాట్లాడారు. ఈ నెల 20 తేదీన నిరవధిక నిరాహార దీక్ష చేయనున్నట్లు తెలిపారు. డిపెండెంట్ ఉద్యోగాల భర్తీ కోసం మెడికల్ బోర్డ్ ఏర్పాటు చేయాలని కవిత డిమాండ్ చేశారు. డిపెండెంట్ ఉద్యోగాలు సింగరేణి కార్మికుల హక్కు అని అన్నారు. అలియాస్ పేర్లు ఉన్న వారి నుంచి అఫిడవిట్లు తీసుకుని పేర్లు మార్చాలన్నారు. సింగరేణి బకాయిలు రూ.50 వేల కోట్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో మూడు వేల ఉద్యోగాల భర్తీ కోసం నోటిఫికేషన్ ఇవ్వాలన్నారు. నెలకు రెండు సార్లు మెడికల్ బోర్డు నిర్వహించాలన్నారు.

## ఆయిల్ పామ్ సాగుతో కోతుల బెడద ఉండదు

మొదటిపేజీ తరువాయి

ఆయిల్ పామ్ డిమాండ్‌కి తగ్గ ఉత్పత్తి లేదని.. రైతులు ఆ సాగు వైపు మొగ్గు చూపాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. ఆయిల్ పామ్ సాగు ద్వారా కోతుల బెడద ఉండదని.. వాతావరణ మార్పుల ఇబ్బంది ఉండదని చెప్పుకొచ్చారు.నర్మెటలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించినట్లు తెలిపారు. జిల్లాలో 50 వేల ఎకరాలు ఆయిల్ పామ్ సాగు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని.. ఇప్పుడు 14 వేల ఎకరాలకు పైగా సాగు జరుగుతోందని మంత్రి తెలిపారు. ఆయిల్ పామ్ సాగు పెంచడానికి 5 ఎకరాలపైన ఉన్న రైతులతో సమావేశం ఏర్పాటు చేశామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. శుక్రవారం హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్నపేట మండలం జనగామ గ్రామంలో మెగా పామ్ ఆయిల్ ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి ఆయిల్ పామ్ మొక్కలు నాటారు. అనంతరం మంత్రి పొన్నం మాట్లాడుతూ.. ఒక్కో చిన్న గ్రామంలో 100 ఎకరాల ఆయిల్ పామ్ సాగు దాటిస్తే రూ.5 లక్షలు, పెద్ద గ్రామాల్లో 200 ఎకరాలపైన సాగు ప్రోత్సహిస్తే రూ.10 లక్షల అభివృద్ధి ప్రోత్సాహకాలు అందిస్తామని వెల్లడించారు. ఎల్‌నినో రాబోతోందని.. తీవ్ర కరవు కాటకాలు వర్షాభావ పరిస్థితులు ఉంటాయని మంత్రి తెలిపారు. దీంతో రైతులు ఆరుతడి పంటలు వేసుకోవాలని సూచించారు. రాజకీయాలకు అతీతంగా రైతాంగం గురించి ఆలోచించే వారు ఆయిల్ పామ్ సాగుపై అవగాహన కల్పించాలని పొన్నం ప్రభాకర్ సూచించారు. దేశానికి ఆయిల్ పామ్ అత్యవసరమని మంత్రి వివేక్ వెంకట స్వామి అన్నారు. ఇరాన్ యుద్ధం వల్ల ధరలు పెరుగుతున్నాయని.. ఆయిల్ పామ్ దిగుమతి చేసుకుంటే ఇబ్బందులు తప్పవని.. అందుకోసం సొంతంగా ఉత్పత్తి పెంచాలని కోరారు. గత సంవత్సరం కాళేశ్వరం ప్రాజెక్ట్ లేనప్పటికీ 25 శాతం అదనంగా వడ్లు కొనుగోలు చేయడం జరిగిందని చెప్పారు. ఆయిల్ పామ్‌కు పెద్దగా నీళ్లు అవసరం లేదన్నారు. చెన్నూరులో కూడా ఆయిల్ పామ్ సాగు వైపు చూస్తున్నారన్నారు '100 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేసిన గ్రామాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ రూ.5 లక్షలు ప్రోత్సాహకం ఇస్తే.. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగా నేను కూడా రూ.5 లక్షలు ఇస్తాను' అని మంత్రి వివేక్ ప్రకటించారు.

## సోషల్ మీడియా దుర్వినియోగంపై కఠిన చట్టం



మొదటిపేజీ తరువాయి

**పారిశ్రామిక హబ్‌గా ఆంధ్రప్రదేశ్**

రాష్ట్రంలో పారిశ్రామిక వృద్ధి కోసం పలు సంస్థలకు రాయితీ ధరలపై భూముల కేటాయింపులు జరిపారు. తిరుపతి శ్రీసిటీలో మొండెలీజ్ ఇండియా చాక్లెట్ తయారీ యూనిట్ విస్తరణకు, చిత్తూరు జిల్లా కుప్పంలో అవెరాన్ ప్యానెల్స్ వుడ్ ప్యానెల్ తయారీ ప్రాజెక్టుకు, విశాఖపట్నంలో అదానీ ఫౌండేషన్ విద్యా వ్యవస్థ ఏర్పాటుకు భూములు కేటాయించారు. కర్నూలు జిల్లా జొన్నగిరి గోల్డ్ మైన్ ప్రాజెక్టుకు లీజు భూములు ఇచ్చేందుకు ఆమోదముద్ర వేశారు.

**గ్రామీణ మౌలిక వసతుల విస్తరణ**

చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలో మైనర్ ఇరిగేషన్ ట్యాంకులకు నీటిని అందించేందుకు, బీరగానిపల్లి రిజర్వాయర్ నిర్మాణ పనులకు రూ.67.98 కోట్లతో పరిపాలనా ఆమోదం తెలిపారు. ఆప్ మార్క్‌ఫెడ్ సంస్థ తాజా వర్కింగ్ క్యాపిటల్ కింద రూ.1800 కోట్ల రుణం పొందేందుకు అనుమతించారు. ఈ నిధులను ధాన్యపు సేకరణ, విత్తన పంపిణీ వంటి రైతు సంక్షేమ కార్యకలాపాలకు వినియోగిస్తారని తెలిపారు.

**ప్రత్యేక న్యాయస్థానాల ఏర్పాటు**

జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) కేసుల త్వరితగతిన విచారణ కోసం యావత్ ఆంధ్రప్రదేశ్ అధికార పరిధి కలిగిన ఒక ప్రత్యేక కోర్టును విశాఖపట్నంలో జిల్లా సెషన్స్ జడ్జి స్థాయిలో ఏర్పాటు చేయనున్నారు. ఇందుకోసం 16 పోస్టులను మంజూరు చేశారు. దీనితో పాటు హైకోర్టులో జిల్లా జడ్జి కేడర్‌లో ఒక రిజిస్ట్రార్ (కోర్ట్ అండ్ కేస్ మేనేజ్‌మెంట్) పోస్టును మంజూరు చేస్తూ మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది.

### ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

## మంత్రి నారా లోకేష్



మొదటిపేజీ తరువాయి

**ద్వైపాక్షిక సంబంధాలు**

రిపబ్లిక్ ఆఫ్ కొరియాలోని భారత రాయబారి గౌరంగలాల్ దాస్ మాట్లాడుతూ భారత్, కొరియా మధ్య ఆర్థిక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో రాష్ట్ర స్థాయి సహకారం ఎంతో ముఖ్యమని తెలిపారు. తయారీ, సాంకేతిక రంగాలలో ఆంధ్రప్రదేశ్ బలాలు కొరియా సామర్థ్యాలకు సరిపోలుతాయని పేర్కొన్నారు. కొరియా విదేశాంగ మంత్రిత్వ శాఖ డైరెక్టర్ జనరల్ లీ మిన్-క్యోంగ్, సీఐఐ ఆంధ్రప్రదేశ్ ఛైర్మన్ ఎస్. నరేంద్ర కుమార్ కూడా రెండు ప్రాంతాల మధ్య ఉన్న అనుకూలతలను వివరించారు.

**పెట్టుబడి అవకాశాలు**

ఏపీ ఐటీఈడసీ కార్యదర్శి భాస్కర్ కటమ్నేని రాష్ట్రంలోని పెట్టుబడి అవకాశాలపై సవివరమైన ప్రజెంటేషన్ ఇచ్చారు. విశాఖపట్నంలో నవంబర్ 12, 13 తేదీల్లో జరగనున్న 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సుకు కొరియా పరిశ్రమలను ఆహ్వానించడానికి ఈ రోడ్‌షో ఒక మంచి వేదికగా నిలిచిందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉన్నతాధికారులు, కొరియా పరిశ్రమల ప్రతినిధులు, వ్యాపార నాయకులతో కలిపి సుమారు 120 మందికి పైగా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఖరీఫ్‌కు సమృద్ధిగా ఎరువుల నిల్వలు

మొదటిపేజీ తరువాయి

**అమరావతి, జూలై 10 (సదా మీకోసం) :**

ఖరీఫ్ సీజన్‌లో రైతులకు అవసరమైన యూరియా, డీఏపీతో పాటు అన్ని రకాల ఎరువులను ప్రభుత్వం సమృద్ధిగా అందుబాటులో ఉంచిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 3.70 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా, 0.90 లక్షల మెట్రిక్ టన్నుల డీఏపీ నిల్వలు అందుబాటులో ఉన్నాయని ఒక ప్రకటనలో వెల్లడించారు. జిల్లాల వారీగా నిల్వలను నిరంతరం సమీక్షిస్తున్నామని చెప్పారు.

**ఎరువుల లభ్యత**

రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా జిల్లాల వారీగా మార్క్‌ఫెడ్ గోదాముల్లో తగిన బఫర్ స్టాక్‌ను ఉంచామని మంత్రి తెలిపారు. ఎక్కడైనా నిల్వలు తగ్గిన వెంటనే అదనపు ఎరువులను తరలించేలా అధికారులు పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. చాలా కంపెనీల నుంచి ఎరువుల స్టాక్‌ను వ్యవసాయ శాఖ స్వాధీనం చేసుకుని ప్రభుత్వ గోదాముల్లో భద్రపరుస్తోందని, నిరంతరం అదనపు ర్యాకులు రాష్ట్రానికి చేరుతున్నాయని వివరించారు.

**సంకిలి ఘటనపై స్పందన**

విజయనగరం జిల్లా సంకిలి రైతు సేవా కేంద్రం వద్ద జరిగిన ఘటనపై మంత్రి స్పందించారు. అక్కడ యూరియా పంపిణీ సమయంలో రైతులు పెద్ద సంఖ్యలో రావడంతో అదనపు డిమాండ్ ఏర్పడిందన్నారు. వెంటనే సమీప కేంద్రం నుంచి అదనంగా 444 బస్తాల యూరియాను తెప్పించి అందుబాటులో ఉంచామని తెలిపారు. టోకెన్ విధానం, క్యూలైన్ ఏర్పాటు చేసి పంపిణీని క్రమబద్ధీకరించినట్లు పేర్కొన్నారు.

**రైతులకు భరోసా**

రాష్ట్రంలో ఎక్కడా ఎరువుల కొరత లేదని, కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి అచ్చెన్నాయుడు విమర్శించారు. రైతులు అలాంటి అసత్య ప్రచారాలను నమ్మవద్దని, అవసరమైన ఎరువులను ప్రభుత్వం సమయానికి అందిస్తుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వ యంత్రాంగం రైతులకు ఇబ్బందులు కలగకుండా నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తోందని స్పష్టం చేశారు.

## కువైట్‌లో జులై 19 వరకు పాస్‌పోర్ట్,

మొదటిపేజీ తరువాయి

కువైట్‌లో భారత ఎంబసీ కీలక అప్‌డేట్ ఇచ్చింది. జులై 19 వరకు భారతీయుల సాధారణ పాస్‌పోర్ట్, వీసా సేవలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. పాలనాపరమైన కారణాల వల్ల ఈ నిర్ణయం తీసుకున్నామని, కేవలం అత్యవసర కేసుల్లో మాత్రమే సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపింది. ఇందుకోసం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల మధ్య కాన్సులర్ విభాగాన్ని సంప్రదించాలని పేర్కొంటూ కువైట్‌లోని భారత ఎంబసీ ఓ ప్రకటన విడుదల చేసింది.

ఈ సమయంలో తత్కాల్ పాస్‌పోర్ట్ జారీ, ఎన్ఆర్ఐ సర్టిఫికెట్లు, ఈ-వీసాలు, సివిల్ ఐడీ గడువు ముగుస్తున్న వారికి స్వల్పకాలిక పాస్‌పోర్ట్ దరఖాస్తులను మాత్రమే స్వీకరిస్తామని పేర్కొంది. తాత్కాలిక ఆంక్షలు ఎత్తివేసే వరకు సాధారణ పాస్‌పోర్ట్, వీసా (జఅఙు) సేవల దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన ఉండదని స్పష్టం చేసింది. తదుపరి ప్రకటన వచ్చేవరకు కువైట్‌లోని అన్ని ఇండియన్ కాన్సులర్ అప్లికేషన్ సెంటర్లు (×జూాజ) కూడా మూసివేసే ఉంటాయని తెలిపింది. ఇదిలాఉంటే, ఇటీవల యూఏఈలోనూ కొన్ని రోజులపాటు భారత్ పాస్‌పోర్ట్, వీసా, ఇతర సర్వీసులు తాత్కాలికంగా నిలిచిపోగా.. కొత్త సర్వీస్ ప్రొవైడర్‌కు కాన్సులర్ సేవలు మారినందునే ఆ అంతరాయం ఏర్పడినట్లు సమాచారం.

### పేపర్లు గాల్లోకి విసిరిన పిటిషనర్..

## సుప్రీంకోర్టులో అనూహ్య ఘటన!

మొదటిపేజీ తరువాయి

సుప్రీం కోర్టు (ాబజూతీవఎవ జశీబతీ)లో శుక్రవారం అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. ఓ కేసు విచారణ జరుగుతుండగా.. పిటిషనర్ ఆగ్రహంతో తన కేసుకు సంబంధించిన పేపర్లు గాల్లోకి విసిరి దురుసుగా ప్రవర్తించడంతో అంతా షాక్‌కు గురయ్యారు. ఈ క్రమంలో కోర్టులో కాసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అలహాబాద్ హైకోర్టు ఉత్తర్వును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై జస్టిస్ కె.వి.విశ్వనాథన్, జస్టిస్ ఆలోక్ అరాథేలతో కూడిన ధర్మాసనం విచారణ చేపడుతుండగా ఈ ఘటన చోటుచేసుకుంది.

విచారణ సమయంలో తన కేసును స్వయంగా వాదించుకున్న పిటిషనర్ 'లఖ్‌నవూ ఏసీపీపై ఎఫ్ఐఆర్ నమోదుకు చర్యలు తీసుకోవాల్సిందిగా మిమ్మల్ని ఆదేశిస్తున్నాను' అని తొలుత వాదనలు ప్రారంభించాడు. దీంతో మీరు మాకు ఆదేశాలు ఇస్తున్నారా? అని న్యాయమూర్తి జస్టిస్ విశ్వనాథన్ ఆయన్ను ప్రశ్నించారు. అందుకు పిటిషనర్ బదులిస్తూ.. 'నావైపు నుంచి చెప్పాల్సింది ఇంతే. అన్నీ రికార్డులో ఉన్నాయి' అని అన్నాడు. అనంతరం అతడు ఆగ్రహంతో తన కేసు పత్రాలను గాల్లోకి విసిరేయడంతో న్యాయమూర్తులు సహా కోర్టు రూమ్‌లో ఉన్నవారంతా ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. భద్రతా సిబ్బంది వెంటనే ఆ పిటిషనర్‌ను బయటకు పంపేశారు. ఈ ఘటనపై న్యాయస్థానం ఎటువంటి ప్రకటన చేయలేదు.

## పోలీసులను నమ్మితే..

### నాపైనే నిందలేశారు: 'కరూర్' ఘటనపై విజయ్

మొదటిపేజీ తరువాయి

"ఒక మనిషి ఉన్నత శిఖరాలను అధిరోహించినా సరే.. తన జీవితంలో ఎక్కడో ఓ చోట బాధాకరమైన క్షణాలను ఎదుర్కోక తప్పదు. నా రాజకీయ ప్రయాణంలో కరూర్ ఘటన (ఖుతీబతీ ోఖఎజూావసవ) అలాంటిదే. ఆ తొక్కిసలాటలో ఎంతోమంది తల్లులు తమ బిడ్డలను కోల్పోయారు. దీనికి బాధ్యులెవరు? ఆ రోజు ర్యాలీకి రద్దీ ఎక్కువగా ఉందని పోలీసులకు అనిపించినప్పుడు మమ్మల్ని అలర్ట్ చేయాల్సింది. లేదా సమావేశాన్ని రద్దు చేయాల్సింది. వారికి అన్ని హక్కులూ ఉన్నాయి కదా..! కానీ, అవేవీ చేయకుండా వారు చోద్యం చూశారు. బహుశా అలా చేయమని వారిపై ఎవరి (నాటి డీఎంకే ప్రభుత్వాన్ని ఉద్దేశిస్తూ) ఒత్తిడైనా ఉండి ఉంటుంది. రద్దీని నియంత్రించగలరని నేను పోలీసులను నమ్మాను. కానీ, నా వల్లే మరణాలు జరిగాయని నాడు నాపై నిందలేశారు. ఘటన తర్వాత నేను పారిపోయానని ప్రత్యర్థులు నాపై బురదజల్లారు. కానీ, నేను పారిపోలేదు. ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చా" అని విజయ్ అన్నారు. కరూర్ విషాదాన్ని తానెప్పటికీ మర్చిపోలేనని, మృతుల జ్ఞాపకార్థం పార్టీ తరఫున స్మారకాన్ని నిర్మిస్తానని సీఎం వెల్లడించారు.

ఈ సందర్భంగా తన ప్రభుత్వాన్ని కూల్చేందుకు ఇటీవల జరిగిన ప్రయత్నాలపై విజయ్ స్పందించారు. ప్రజలు తనవైపే ఉన్నారని తెలిపారు. ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా.. తమను అధికారంలో నుంచి దించలేరంటూ డీఎంకే- అన్నాడీఎంకేపై పరోక్ష విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వాలు భారీ ఎత్తున అవినీతికి పాల్పడ్డాయని విజయ్ విమర్శించారు. తమ హయాంలో ప్రభుత్వ ఆఫీసుల్లో అవినీతి పేరే వినిపించదని తెలిపారు. ఒక్క పైసా కూడా లంచం తీసుకోకుండా.. నిజాయతీగా ప్రజలకు సేవలందిస్తున్నట్లు పేర్కొన్నారు.

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల సమయంలో గతేడాది సెప్టెంబరులో కరూర్ ఘటన జరిగిన సంగతి తెలిసిందే. విజయ్ ఎన్నికల ప్రచారం నిమిత్తం టీవీకే పార్టీ ఏర్పాటు చేసిన ర్యాలీలో తొక్కిసలాట జరిగి 41 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన విజయ్.. అధికారంలోకి వచ్చిన తర్వాత బాధిత కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తానని ప్రకటించారు. అన్నట్లుగానే.. నేడు అర్హులైన వారికి నియామక పత్రాలు అందజేశారు.

## ఎన్ఐఏ కేసుల విచారణకు ప్రత్యేక కోర్టు

మొదటిపేజీ తరువాయి

**అమరావతి, జూలై 10 (సదా మీకోసం) :**

జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) చట్టం కింద నమోదయ్యే కేసుల విచారణ కోసం విశాఖపట్నంలో ప్రత్యేక కోర్టు ఏర్పాటుకు మంత్రివర్గ సమావేశంలో ఆమోదం లభించిందని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ భేటీలో న్యాయ శాఖకు సంబంధించిన రెండు కీలక ప్రతిపాదనలకు ఆమోదం లభించినట్లు చెప్పారు.



**విశాఖలో ప్రత్యేక కోర్టు**

సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఎన్ఐఏ కేసులను నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించేందుకు ఈ ప్రత్యేక కోర్టును ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 20 ఎన్ఐఏ కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిలో 19 కేసులు విశాఖపట్నంలోనే ఉన్నాయని పేర్కొన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రం మొత్తం పరిధిగా ఉండేలా విశాఖలో జిల్లా, సెషన్స్ జడ్జి స్థాయిలో ఒక ప్రత్యేక ఎన్ఐఏ కోర్టును, 16 మంది సిబ్బందిని కేటాయించినట్లు తెలిపారు.

**కొత్త రిజిస్ట్రార్ పోస్టు**

రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం హైకోర్టులో జిల్లా న్యాయమూర్తి స్థాయికి చెందిన రిజిస్ట్రార్ (కోర్టు కేస్ అండ్ మేనేజ్మెంట్) పోస్టు సృష్టికి కూడా మంత్రివర్గ సమావేశంలో గ్రీన్ సిగ్నల్ లభించిందని మంత్రి ఫరూక్ వెల్లడించారు. సుప్రీంకోర్టు ఆదేశాలు, కేస్ ఫ్లో మేనేజ్‌మెంట్ కమిటీ చేసిన సిఫార్సుల మేరకు హైకోర్టు చేసిన ప్రతిపాదనను ప్రభుత్వం ఆమోదించిందని వివరించారు.

**కేసుల తగ్గింపునకు వీలు**

ఈ కొత్త రిజిస్ట్రార్ పోస్టు ఏర్పడటం వల్ల జిల్లా న్యాయస్థానాలలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను వేగంగా సమీక్షించి, వాటి సంఖ్యను తగ్గించేందుకు వీలు కలుగుతుందని న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా న్యాయవ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు తీసుకుంటోందని ఆయన స్పష్టం చేశారు.

# హుస్నాబాద్‌ను తెలంగాణలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం

**●45.15 కోట్లతో ఏటీసీ నిర్మాణానికి శంకుస్థాపన**

**●మంత్రులు పొన్నం ప్రభాకర్,వివేక్ వెంకట్ స్వామి**

**జనసముద్రం న్యూస్, సిద్దిపేట జూలై 10 :(కోహెడ ప్రసాదరావు)**



హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో తీర్చిదిద్దుతామని మంత్రులు పొన్నం ప్రభాకర్, గడ్డం వివేకలు వెల్లడించారు.

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలో శుక్రవారం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామితో కలిసి పాల్గొన్నారు. జనగామ గ్రామంలో మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ కార్యక్రమం, తోటపల్లి గ్రామంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) నిర్మాణానికి భూమిపూజ, టామ్‌కాం ఆధ్వర్యంలో మెగా విదేశీ ఉద్యోగ మేళా, ఉమ్మాపూర్‌లో శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల భవనాల నిర్మాణానికి శంకుస్థాపన శుక్రవారం కార్యక్రమాలను నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, హుస్నాబాద్ ప్రాంత రైతుల ఆదాయం పెంచేందుకు ఆయిల్ పామ్ సాగును విస్తృతంగా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. జిల్లాలో 50 వేల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు లక్ష్యంగా పెట్టుకోగా ఇప్పటికే 14 వేల ఎకరాలకు పైగా సాగు జరుగుతోందన్నారు. 5 ఎకరాలకు పైగా భూమి ఉన్న రైతులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ఆయిల్ పామ్ సాగుపై అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు.ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలు ఉన్నందున రైతులు ఆయిల్ పామ్ వంటి దీర్ఘకాలిక, లాభదాయక పంటల వైపు మొగ్గు చూపాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం ఎకరాకు రూ.50 వేల వరకు సబ్సిడీ అందిస్తోందని, నాలుగు సంవత్సరాల వరకు అంతర పంటలు సాగు చేసుకునే అవకాశం కూడా ఉందన్నారు. నర్మేటలో ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీ అందుబాటులో ఉండటంతో రైతులకు మార్కెటింగ్ సమస్య ఉండదని వివరించారు. ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించే గ్రామాలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తామని మంత్రి ప్రకటించారు. చిన్న గ్రామాల్లో 100 ఎకరాలకు పైగా, పెద్ద గ్రామాల్లో 200 ఎకరాలకు పైగా ఆయిల్ పామ్ సాగు జరిగితే వరుసగా రూ.5 లక్షలు, రూ.10 లక్షల అభివృద్ధి ప్రోత్సాహక నిధులు అందజేస్తామని తెలిపారు.

హుస్నాబాద్‌లో రూ.45.15 కోట్ల వ్యయంతో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ నిర్మాణం ప్రారంభించడం చారిత్రాత్మక ఘట్టమని మంత్రి పేర్కొన్నారు. టాటా టెక్నాలజీస్ భాగస్వామ్యంతో ఏర్పాటు చేస్తున్న ఈ కేంద్రం ద్వారా యువతకు రోబోటిక్స్, 3డీ ప్రింటింగ్, ఇండస్ట్రియల్ ఆటోమేషన్, ఎలక్ట్రిక్ వెహికల్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఎల్ ఓ టి), ప్రొడక్ట్ డిజైన్ వంటి అత్యాధునిక సాంకేతిక రంగాల్లో శిక్షణ అందుతుందని తెలిపారు. ఒక్కో శిక్షణార్థికి నెలకు రూ.2 వేల స్టైపెండ్ కూడా ప్రభుత్వం అందిస్తోందన్నారు. హుస్నాబాద్‌ను వెనుకబడిన ప్రాంతంగా కాకుండా విద్య, వైద్యం, పర్యాటకం, పరిశ్రమలు, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. 250 పడకల ఆసుపత్రి, పీజీ మెడికల్ కాలేజీ, నాలుగు లైన్ల రహదారి, అర్బన్ ఫారెస్ట్ పార్క్, ఎల్లమ్మ చెరువు పర్యాటక అభివృద్ధి, ఇండస్ట్రియల్ పార్క్ వంటి అనేక ప్రాజెక్టులు వేగంగా ముందుకు సాగుతున్నాయని తెలిపారు.టామ్‌కాం ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా విదేశీ ఉద్యోగ మేళాకు సుమారు 1,500 మంది నిరుద్యోగ యువత నమోదు చేసుకోవడం సంతోషకరమని మంత్రి అన్నారు. ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేస్తూ, స్థానిక యువత ప్రపంచ స్థాయి ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. జర్మనీ సహా పలు దేశాల్లో ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉన్నాయని, హుస్నాబాద్‌లో జర్మన్ భాషా శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. జర్మన్ భాష నేర్చుకునే యువతకు వ్యక్తిగతంగా నెలకు రూ.1,000 స్టైపెండ్ అందించేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.వ్యవసాయ పనిముట్ల తయారీ, ఎంఎస్‌ఎంఈ రంగాల్లో కూడా ప్రత్యేక నైపుణ్య శిక్షణ అందించి యువతను స్వయం ఉపాధి వైపు ప్రోత్సహిస్తామని మంత్రి తెలిపారు. హుస్నాబాద్‌లో డ్రైవింగ్ స్కూల్ ఏర్పాటు చేయాలని కూడా ప్రభుత్వాన్ని కోరినట్లు చెప్పారు.

ఉమ్మాపూర్‌లో శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల శాశ్వత భవనాల నిర్మాణానికి భూమిపూజ చేయడం ఆనందదాయకమని మంత్రి అన్నారు. ఏడాది వ్యవధిలో నిర్మాణ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల హాస్టల్ నిర్మాణానికి రూ.15 కోట్ల పరిపాలనా అనుమతులు మంజూరయ్యాయని, త్వరలోనే శంకుస్థాపన నిర్వహిస్తామని తెలిపారు.ప్రభుత్వం ఏర్పడిన తర్వాత హుస్నాబాద్ ప్రాంతానికి ఇంజనీరింగ్ కళాశాల, లా కళాశాల, ఫార్మసీ కళాశాల వంటి విద్యాసంస్థలు మంజూరు చేశామని, విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు, సైకిళ్లు వంటి సౌకర్యాలు కల్పిస్తూ నాణ్యమైన ఉన్నత విద్య అందిస్తున్నామని పేర్కొన్నారు.గౌరవెల్లి ప్రాజెక్టు కాలువల నిర్మాణానికి ప్రభుత్వం రూ.220 కోట్లు కేటాయించిందని, రైతుల ప్రయోజనాలే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. హుస్నాబాద్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, రైతులు, యువత, విద్యార్థుల భవిష్యత్తును బలోపేతం చేసే దిశగా అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగవంతం చేస్తామని మంత్రి తెలిపారు.

మంత్రి వివేక్ వెంకట్ స్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో నైపుణ్యాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని పేర్కొంటూ, టాటా టెక్నాలజీస్ భాగస్వామ్యంతో రూ.4 వేల కోట్లకు పైగా వ్యయంతో 119 అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కేంద్రాల్లో రోబోటిక్స్, 3డీ ప్రింటింగ్, ఈవీ మెయింటెనెన్స్, ఇండస్ట్రియల్ ఆటోమేషన్, డిజిటల్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ వంటి ఆధునిక కోర్సుల్లో శిక్షణ అందించనున్నట్లు వెల్లడించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఏ టి సిలలో శిక్షణ పొందే ప్రతి విద్యార్థికి నెలకు రూ.2 వేల స్టైపెండ్ అందిస్తున్నామని తెలిపారు. అలాగే జర్మన్ భాష నేర్చుకునే యువతకు ప్రత్యేక ప్రోత్సాహకాలు కల్పిస్తూ విదేశీ ఉపాధికి సిద్ధం చేస్తున్నామని చెప్పారు.టామ్‌కాం ద్వారా రాష్ట్ర యువతకు దేశ, విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని, ఇందుకోసం ప్రభుత్వం రూ.90 కోట్ల బడ్జెట్ కేటాయించిందని తెలిపారు. విదేశాల్లో లక్షల సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉన్నాయని, యువత నైపుణ్యాలు, భాషా పరిజ్ఞానం పెంపొందించుకుని ఆ అవకాశాలను అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత లక్షకు పైగా ఉద్యోగాలను భర్తీ చేశామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు వంటి సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తోందన్నారు. హుస్నాబాద్‌లో శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు కావడం ఈ ప్రాంత విద్యార్థులకు గొప్ప అవకాశమని పేర్కొన్నారు. కళాశాల హాస్టల్ నిర్మాణం, ఆధునిక వసతుల కల్పనతో పాటు విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్య అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. హుస్నాబాద్‌లో ఏర్పాటు చేస్తున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని, ఇక్కడి నుంచి శిక్షణ పొందిన యువత ప్రపంచవ్యాప్తంగా ఉపాధి అవకాశాలు సాధించాలని మంత్రి వివేక్ వెంకట్ స్వామి ఆకాంక్షించారు.కార్యక్రమంలో మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి,ఉపాధి శిక్షణ శాఖ డైరెక్టర్ క్రాంతి వెస్లీ ,సిపి రష్మీ పెరుమాళ్,ఆడిషన్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మీ వైస్ చైర్మన్ చిత్తారి పద్మ, ,మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి వైస్ చైర్మన్ బంక చందు , కౌన్సిలర్ లు ,సర్పంచ్ లు ముఖ్య నేతలు,అధికారులు పాల్గొన్నారు.

# కోతుల నడుమ గ్రామంలో ఘనంగా ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

**ఎల్కతుర్తి, జూలై 10(జనసముద్రం)**



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని కోతుల నడుమ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఎర్రోళ్ల హైమావతి--చిరంజీవి దంపతుల నూతన గృహంలో నిర్వహించిన ఈ వేడుకలో కుటుంబ సభ్యులు, గ్రామస్థులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, అలాగే ఇందిరమ్మ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.పేద కుటుంబానికి సొంత ఇంటి కలను సాకారం చేసిన ప్రభుత్వానికి తమ కుటుంబం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని పేర్కొన్నారు.ఇందిరమ్మ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లక్ష్యమని, ప్రతి నిరుపేద కుటుంబానికి సొంత ఇంటిని అందించి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని అన్నారు.అనంతరం ఎర్రోళ్ల హైమావతి--చిరంజీవి దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించి, కొత్త ఇంటిలో కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎర్రోళ్ల చైతన్య కుమార్, పల్లె రాకేష్ గౌడ్, తడుగుల రాజ్‌కుమార్, సరిత తదితరులు పాల్గొన్నారు.

# మై భారత్ వాలంటీర్ల నమోదుకు దరఖాస్తుల ఆహ్వానం

**జిల్లా యువజన అధికారి**

**జనసముద్రం న్యూస్ కోహెడ జూలై 10 : (కోహెడ ప్రసాదరావు)**

మై భారత్ ( మేరా యువభారత్) వాలంటీర్ల నమోదు దరఖాస్తులు చేసుకోవచ్చని జిల్లా యువజన అధికారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న "మై భారత్" ( మేరా యువభారత్) క్రింద

సిద్దిపేట జిల్లాలోని ప్రతి బ్లాకు కి ఒక్కరు చొప్పున వాలంటీర్లను నియమించనున్నట్లు జిల్లా యువజన అధికారి తెలిపారు.

ఎంపికైన వాలంటీర్లు ఆరోగ్యం, అక్షరాస్యత, పారిశుధ్యం, లింగ సమానత్వం తదితర సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమాలు,ప్రచారాలకు నేతృత్వం వహించాల్సి ఉంటుందని అందులో పేర్కొన్నారు.అలాగే అత్యవసర పరిస్థితుల్లో లేదా వివిధ ప్రభుత్వ కార్యక్రమాల అమలులో పరిపాలనకు సహకరించాల్సి ఉంటుందని వివరించారు. వాలంటీర్ల నియామకానికిఅర్హతలు ఆయన పేర్కొన్నారా.

కనీసం పదవ తరగతి (ఎస్ఎస్సి) ఉత్తీర్ణులై ఉండాలని,01-04-2025 నాటికి వయస్సు 18 నుండి 29 సంవత్సరాల మధ్య ఉండాలని,

రెండు సంవత్సరాల కాలానికి నెలకు 5,000/- రూపాయలుఆల్-ఇన్‌క్లూసివ్ గౌరవ వేతనం చెల్లించబడుతుందని వివరించారు.

రెగ్యులర్ విద్యార్థులు దరఖాస్తుకు అర్హులు కాదని తెలిపారు.

ఆసక్తి గల అభ్యర్థులు దిగువ లింక్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

https://mybharat.gov.in/pages/ny_corps_gjt

తెలంగాణలో దరఖాస్తుకు చివరి తేదీ: 20-07-2026 నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఇది

ఎలాంటి పెయిడ్ ఉద్యోగం గాని, కాంట్రాక్టు ఉద్యోగం కాదని స్పష్టం చేశారు. దీని ద్వారా ప్రభుత్వం ద్వారా కానీ, మై భారత్‌లో గాని శఉద్యోగం పొందడానికి వాలంటీర్‌కు ఎలాంటి చట్టపరమైన హక్కు లభించదని వివరించారు.జిల్లాలోని 12 బ్లాకులు కింది విధంగా ఉన్నాయని ఉంది విధంగా పేర్కొన్నారు.

సిద్దిపేట అర్బన్ -కొండపాక,
సిద్దిపేటరూరల్-నారాయణరావుపేట,దుబ్బాక-మిరుదొడ్డి,బెజ్జంకి-కొహెడ,చేర్యాల-కొమురవెల్లి,మద్దూరు-దుళ్మిట్ట,హుస్నాబాద్-అక్కన్నపేట,దౌల్తాబాద్-రాయపోల్, గజ్వేల్-తొగుట,వర్గల్-ములుగు,
జగదేవ్‌పూర్-మార్కూక్,
చిన్నకోడూరు- నంగునూర్, నిర్ణయించినట్లు,

మరిన్ని వివరాలకు జిల్లా యువజన అధికారి కార్యాలయం, సిద్దిపేట (కోటిలింగాల ఆలయం సమీపంలో) సంప్రదించ వచ్చునని అలాగే తమ మొబైల్ 9650889829 నంబర్ సంప్రదించాలని జిల్లా యువజన అధికారి సూచించారు.

# తెలంగాణఅగ్రి గోల్డ్ బాధితులకురాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్.రెడ్డి గారున్యాయం చేయాలి.

**జన సముద్రం న్యూస్ జూలై 10 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో అగ్రిగోల్డ్ పేరుతో ఒక ప్రైవేట్ సంస్థ వారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కోట్లాదిమంది ప్రజలనుండి సేవింగ్స్ పేరుతో వేల కోట్ల రూపాయల ఆదాయం అగ్రిగోల్డ్ సంస్థ వారు సంపాదించుకున్నారుప్రతిరోజు ఇన్స్ స్టాల్ మెంట్స్ రెగ్యులర్గా చెల్లించి ఆ సొమ్ములతోపాటు విలువైన ప్లాట్స్ కూడా పొందవచ్చున నే విస్తృత ప్రచారం చేయడంతో పాటు తమ సంస్థ తరఫున ప్రతినిత్యం సొమ్ములు వసూలు చేయడానికి ఏజెంట్లను కూడా నియమించడం జరిగింది.

మొదటిదశలో మంచిగానే నడుస్తున్నదనే అభిప్రాయం ఏర్పడడం కోసం అగ్రిగోల్డ్ సంస్థ వారు తమ గ్రూప్ సభ్యులకు మొదటి విడత చెల్లింపులు సక్రమంగా జరపడం వల్ల ప్రజలకు అగ్రిగోల్డ్ పై నమ్మకం పెరగ దంతో అగ్రిగోల్డ్ లో సభ్యులుగా చేరే వారి సంఖ్య విపరీతంగా పెరగడంతో అగ్రిగోల్డ్ ఆస్తులు వేలకోట్ల రూపాయలుగా విస్తరించాయి.

దీంతో బడా బాబుల కళ్ళు ఈఆస్తుల మీద పడడ0తో, అన్న వస్త్రాలకోసం వెళితే ఉన్న వస్త్రాలు పోయినట్లుగా, వ్యాపారం ద్వారా సంపాదించిన ప్రజల సొమ్ములు తిరిగి వాళ్లకు చెల్లించలేని పరిస్థితులు ఏర్పడ్డాయని కొందరి అభిప్రాయంగాఉంది.

చెరపకురా చెడేవు అనే సామెత అగ్రిగోల్డ్ కువర్తించినా, అగ్రి గోల్డ్ వల్ల వందల కోట్ల రూపాయలు నష్టపోయిన ఉభయ తెలుగు రాష్ట్ర ప్రజలు.

ఈవిషయంలో ఏపీ ప్రభుత్వం మంత్రివర్గ ఉప సంఘాన్ని నియమించి లక్షలాదిమంది అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేస్తామని ఏపీ ప్రభుత్వం ముందుకురావడాన్నిఅభినందిస్తూ, తెలంగాణలో ఉన్న అగ్రిగోల్డ్ బాధితులకు కూడా తెలంగాణ ముఖ్యమంత్రి గౌ.. శ్రీ రేవంత్ రెడ్డి గారు న్యాయం చేయాలని అగ్రిగోల్డ్ బాధితులు కోరుతున్నారు.

# ఆయిల్ ఫామ్ తో అధిక లాభాలు

**●సాగు పై శ్రద్ధ కనబరచాలి**

**మంత్రులు పొన్నం వివేక్ సూచన.**

**జన సముద్రం న్యూస్ కోహెడ జూలై 10 : (కోహెడ ప్రసాదరావు)**






రైతులు ఆయిల్ ఫాగ్ సాగుపై శ్రద్ధ గణపరచాలని మంత్రులు పొన్నం ప్రభాకర్, గడ్డం వివేక్ లు రైతాంగాన్ని కోరారు

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్న పేట మండలం జనగామ గ్రామంలో మెగా ఫామ్ ఆయిల్ ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా ఆయిల్ పామ్ల లో మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి లు శుక్రవారం మొక్కలు నాటారు.కార్యక్రమంలో మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరాం చక్రవర్తి ,జాయింట్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ ,మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శివయ్య, జిల్లా ఉద్యానవన అధికారి సువర్ణ, జిల్లా వ్యవసాయ అధికారి స్వరూపారాణి, ఇతర ముఖ్య నేతలు , అధికారులు పాల్గొన్నారు. తొలుత ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న రైతు సంపత్ ను మంత్రులుఅభిందించి, సత్కరించారు. ఈ సందర్భంగామంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ,జనగామలో ఆయిల్ ఫామ్ సాగు కోసం మొక్కలు నాటినందున మ అభినందనలు తెలియజేస్తున్నట్లు ప్రకటించారు.తన 8 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ మొక్కలు నాటుతున్న రైతు సంపత్ నుఅభినందించారు.ఆయిల్ ఫామ్ సాగు పెంచడానికి 5 ఎకరాల పైన ఉన్న రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఆయిల్ ఫామ్ డిమాండ్ కి తగ్గ ఉత్పత్తి లేదని రైతులు ఆయిల్ ఫామ్ సాగు వైపు మొగ్గు చూపాలని ఆయన కోరారు.మనకు కూత వేటు దూరంలో నర్మేట లో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ను ముఖ్యమంత్రి గారు ప్రారంభించారని గుర్తు చేశారు.హుస్నాబాద్ ప్రాంత రైతాంగానికి విజ్ఞప్తి అన్ని గ్రామాల సర్పంచ్ లు , ప్రజా ప్రతినిధులు అధికారులు ఆయిల్ ఫామ్ సాగు వైపు మొగ్గ చూపాలని కోరారు. జిల్లాలో 50 వేల ఎకరాలు ఆయిల్ ఫామ్ సాగు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నా మనీ,

ప్రస్తుతం 14 వేల ఎకరాలకు పైగా సాగు జరుగుతుందని వివరించారు.ఒక్కో చిన్న గ్రామంలో 100 ఎకరాలు ఆయిల్ ఫామ్ సాగు చేస్తే 5 లక్షలు ,పెద్ద గ్రామాల్లో 200 ఎకరాల పైన సాగు ప్రోత్సహిస్తే 10 లక్షల అభివృద్ధి ప్రోత్సాహకాలు అందిస్తామని వెల్లడించారు.ఎల్ నినో రాబోతుందని,తీవ్ర కరువు కాటకాలు వర్షాభావ పరిస్థితులు ఉంటాయిని ,రైతులు ఆరుతడి పంటలు వేసుకోవచ్చునని సూచించారు.5 ఎకరాలు ఉన్న రైతు 3 ఎకరాలు ,10 ఎకరాలు ఉన్న రైతు 7 ఎకరాలు ఆయిల్ ఫామ్ సాగు చేయాలని కోరారు.

దీని ద్వారా కోతుల బెడద ఉండదు , వాతావరణ మార్పులు ఇబ్బంది ఉండదని వెల్లడించారు.

4 సంవత్సరాల వరకు అంతర్ పంటలు సాగు చేయవచ్చునని,

ప్రభుత్వం సబ్సిడీ కూడా ఇస్తుందని చెప్పారు.

రైతు భరోసా వస్తుందని, ఎకరాకు ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగు సబ్సిడీ ఇస్తుందని,ఎకరాకు 50 వేల రూపాయలు అందిస్తున్నామని చెప్పారు.

నర్మేట లో 40 వేల మెట్రిక్ టన్నుల ఆయిల్ ఫామ్ వస్తుందని,రాజకీయాలకు అతీతంగా రైతాంగం గురించి ఆలోచించే వారు ఆయిల్ ఫామ్ సాగు పై అవగాహన కల్పించాలని కోరారు.కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట్ స్వామి ద్వారా ఏ టి ఎస్

లకు శంకుస్థాపన చేసుకుంటున్నామని వివరించారు.టామ్ కాం కంపనీ ద్వారా విదేశాలకు వెళ్ళే వారికి ఉద్యోగాలు రావడానికి ఉద్యోగ మేళా ఉపయోగించుకోవాల కోరారు.

మంత్రి వివేక్ వెంకట్ స్వామి మాట్లాడుతూ,

ఈ ప్రాంతంలో 50 వేల ఎకరాలు ఆయిల్ ఫామ్ సాగు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.. ఇప్పటికే 14 వేల ఎకరాల్లో జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు జరుగుతుందని తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగు చేసే వారికి 4 సంవత్సరాల వారికి సబ్సిడీ వస్తుందని ఆయన అన్నారు.ఇరాన్ యుద్ధం వల్ల ధరలు పెరుగుతున్నాయిని,ఆయిల్ ఫామ్ దిగుమతి చేసుకుంటే ఇబ్బందులు మనమే ఉత్పత్తి పెంచాలని కోరారు.4 సంవత్సరాలు ఓపిక పడితే తర్వాత మంచి లాభాలు ఉంటాయని చెప్పారు.

గత సంవత్సరం కాళేశ్వరం ప్రాజెక్ట్ లేనప్పటికీ 25 శాతం అదనంగా వడ్లు కొనుగోలు చేయడం జరిగిందని గోదాం లు నిండి ఉన్నాయని చెప్పారు.

కేంద్ర ప్రభుత్వం నుండి బయటకు రైస్ ఎగుమతి కావడం లేదని,అదనంగా ఎఫ్ సి ఐ వాళ్ళు రైస్ తీసుకోవడం లేదని,

దీనికి ఆయిల్ ఫామ్ కి పెద్దగా నీళ్ళు అవసరం లేదని చెప్పారు.

హుస్నాబాద్ కి దగ్గరలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఉందని,ఎక్కువగా ఆయిల్ ఫామ్ సాగు చేస్తే అధిక లాభాలు ఉంటాయని,

ఆయిల్ ఫామ్ సాగు విషయంలో ప్రోత్సాహకాలు ఉండాలనిజిల్లాలో 50 వేల ఎకరాలు విజయవంతంగా పూర్తి చేస్తే ఇతర రైతులు ముందుకు వస్తారని తెలిపారు.

చెన్నూరు లో కూడా ఆయిల్ ఫామ్ సాగు వైపు చూస్తున్నారని ఆయన అన్నారు.

రాజకీయ నాయకులు అధికారులు గ్రామాల్లో రైతులకు ఆయిల్ ఫామ్ సాగు పై అవగాహన కల్పించాలని కోరారు.100 ఎకరాలు ఆయిల్ ఫామ్ సాగు చేసిన గ్రామాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ 5 లక్షలు ప్రోత్సాహకం ఇస్తే జిల్లా ఇంచార్జీ మంత్రి గా నేను కూడా 5 లక్షలు ఇస్తానని వెల్లడించారు.

# నిరుపేద మిత్రుడికి దుగోడా మిషన్

**--అందించిన మిత్రబృందం**

**జనసముద్రం న్యూస్ కోహెడ జూలై 10: ( కోహెడ ప్రసాదరావు)**



కష్టాల్లో ఉన్న నిరుపేద మిత్రుడికి తన వృత్తికి అవసరమైన దుగోడా మిషన్ ను తోటి మిత్రులు అందించి ఉదారతను చాటుకున్న సంఘటన సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలో శుక్రవారం చోటు చేసుకున్నది.

1991- 92 సంవత్సరములో తమతోపాటు ఎస్ఎస్సి తరగతిలో చదివిన వనపర్తి సత్యనారాయణ ప్రస్తుతం పేదరికంలో ఉండి ఉపాధి కోసం కష్టపడుతుండడం తోటి మిత్రులను కలిసి వేసింది. ఈయన పరిస్థితిని చూసిన ఆ సంవత్సరము మిత్రులు అందరూ కలిసి రేకుల షెడ్డు నిర్మించడం తోపాటు, దుగోడా మిషన్ను ఇవ్వడం జరిగింది. ఇందుకుగాను సుమారు 50 వేల రూపాయలు ఖర్చయినట్లు వారు తెలిపారు.దుగోడ మిషన్ ద్వారా పనిచేసుకొని తన కుటుంబాన్ని పోషించుకుంటానని అదేవిధంగా తనకు దూగోడ మిషన్ అందించిన మిత్రులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియ చేస్తున్నట్లు సత్యనారాయణ వెల్లడించారు. ఈ వితరణ కార్యక్రమంలో సత్యనారాయణ తో పాటు ఆయన సహచర మిత్రులు ముంజ ప్రకాష్ దొండబోయిన కొమురెల్లి పుత్తూరు శ్రీనివాస్ ప్రశాంత్ శంకర్ యాదగిరి శ్రీనివాస్ సత్యం రాజగోపాల్ ప్రతాప్ రెడ్డి లింగం ప్రభాకర్ నారాయణరావు మిత్రులందరు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఉచిత బస్సు పాసులు ఇవ్వాలి

**●హనుమకొండ డిపోలో**

**టిడబ్ల్యూజేఎఫ్ వినతి**

**ఎల్కతుర్తి జూలై 10(జనసముద్రం)**



తెలంగాణ రాష్ట్రంలోని జర్నలిస్టులకు గతంలో అమలులో ఉన్న విధంగానే ఎలాంటి 1/3 చార్జీలు లేకుండా పూర్తిస్థాయి ఉచిత ఆర్టీసీ బస్సు పాసులు మంజూరు చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) డిమాండ్ చేసింది.ఈ మేరకు శుక్రవారం హనుమకొండ డిపో మేనేజర్ కార్యాలయంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డిపో మేనేజర్‌కు వినతిపత్రం సమర్పించారు. జర్నలిస్టులు ప్రజలకు సమాచారాన్ని చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నందున, వారి విధుల నిర్వహణకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం అవసరమని వినతిపత్రంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌డబ్ల్యూజే జాతీయ కౌన్సిల్ సభ్యులు చుంచు ఐలయ్య, టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కన్వీనర్ సాతూరి చంద్రమౌళి, టిడబ్ల్యూజేఎఫ్ ఈసీ సభ్యులు బొల్లంపల్లి శ్రీనివాస్, రాంపెల్లి శ్రీనివాస్, బోలిశెట్టి అశోక్ తదితరులు పాల్గొన్నారు.ప్రభుత్వం సానుకూలంగా స్పందించి జర్నలిస్టులకు పూర్తిస్థాయి ఉచిత బస్సు పాసుల సౌకర్యాన్ని పునరుద్ధరించాలని వారు కోరారు.


# ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణలో డిజిటలైజ్ ప్రక్రియ వేగవంతం చేయాలి,

- భారత ఎన్నికల సంఘం డిప్యూటీ ఎన్నికల కమిషనర్ పవన్ కుమార్ శర్మ,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 10, 2026:**
ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న డిజిటలైజ్ ప్రక్రియ వేగవంతం చేయాలని భారత ఎన్నికల సంఘం డిప్యూటీ ఎన్నికల కమిషనర్ పవన్ కుమార్ శర్మ అన్నారు. శుక్రవారం న్యూ ఢిల్లీ నుండి కార్యదర్శి నవీన్ కుమార్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా భారత ఎన్నికల సంఘం డిప్యూటీ ఎన్నికల కమిషనర్ పవన్ కుమార్ శర్మ, మాట్లాడుతూ ఎన్నికల జాబితాలో పారదర్శకత ప్రజాస్వామ్య బలోపేతానికి కీలకమని అన్నారు. ప్రతి ఎన్నికకు ముందు ఎన్నికల జాబితాను నవీకరించవలసిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందని తెలిపారు. 18 సంవత్సరాల వయసు నుండి అర్హత కలిగిన ప్రతి భారత పౌరుడు, ఆయా నియోజకవర్గంలో సాధారణ నివాసితులు, చట్టపరంగా అనర్హులు కాని వారు ఓటరుగా నమోదు కావచ్చని తెలిపారు. ఇంటింటి సర్వేలు, బూత్ స్థాయి అధికారుల పని తీరు, ఓటరు జాబితాలో పేర్ల నమోదు, తొలగింపు, సవరణ ప్రక్రియలను ఖచ్చితత్వంతో నిర్వహించాలని ఆదేశించారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో



భాగంగా మిగిలిన ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేసి ఈ నెల 24 తేదీ నాటికి డిజిటైజేషన్ ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ నిర్ణీత కాల వ్యవధిలో ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని, దేశ వ్యాప్తంగా గతంలో కూడా పలు మార్లు ప్రత్యేక సవరణ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఏ ఒక్క అర్హులైన పౌరుడు ఓటు హక్కు కోల్పోకుండా, అనర్హులు జాబితాలోకి చేరకుండా జిల్లా ఎన్నికల అధికారులు కఠిన చర్యలు చేపట్టాలని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారమ్ అందజేసిన ఓటర్లందరినీ ముసాయిదా జాబితాలో చేర్చడం జరుగుతుందని, విచారణ లేకుండా ఏ ఓటరు పేరును జాబితా నుండి తొలగించకూడదని తెలిపారు. దరఖాస్తుదారులకు తగిన విచారణ ద్వారా వారి అర్హతను ధృవీకరించిన అనంతరం తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. తుది జాబితా ప్రచురణ తర్వాత ఎవరైనా అసంతృప్తిగా ఉంటే జిల్లా మేజిస్ట్రేట్‌కు అప్పీల్ చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ సవరణ ప్రక్రియలో భాగంగా పోలింగ్ కేంద్రాల



క్రమబద్ధీకరణ చేపట్టడం జరుగుతుందని, ఏ పోలింగ్ కేంద్రంలోనూ 1 వేయి 200 కంటే ఎక్కువ మంది ఓటర్లు ఉండకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు.
రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి, మాట్లాడుతూ ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియ 99.6 శాతం, డిజిటైజేషన్ ప్రక్రియ 21.94 శాతం పూర్తి అయ్యాయని, మిగిలిన ఫారాలు ఈరోజు పంపిణీ పూర్తి చేసి డిజిటైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయడం జరుగుతుందని తెలిపారు.
ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని ఎలాంటి పొరపాట్లు లేకుండా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మ్యాపింగ్ చేసిన డాటా ఆధారంగా ఎన్యుమరేషన్ ఫారాలను సరిచూసుకొని డిజిటైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయడం జరుగుతుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి ప్రధాన రహదారులపై స్పీడ్ బ్రేకర్లు ప్రమాదకరంగా మారుతున్నాయా?

- హెచ్చరిక బోర్డులు, వైట్ లైన్స్ ఏర్పాటు చేయాలని ప్రజల డిమాండ్
- ప్రజల భద్రత కోసం స్పీడ్ బ్రేకర్లకు స్పష్టమైన గుర్తులు అవసరం

**ఎల్కతుర్తి, జూలై 10:(జనసముద్రం)**
హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ప్రధాన రహదారులపై ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్లకు వైట్ లైన్స్, హెచ్చరిక గుర్తులు లేకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ముఖ్యంగా రాత్రి వేళల్లో లేదా అధిక వేగంతో ప్రయాణించే సమయంలో స్పీడ్ బ్రేకర్లు కనిపించకపోవడంతో ఆకస్మికంగా బ్రేకులు వేయాల్సి వస్తోందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దీంతో ద్విచక్ర వాహనాలు స్కిడ్ అయ్యే ప్రమాదం, వెనుక నుంచి వచ్చే వాహనాలు ఢీకొనే అవకాశాలు పెరుగుతున్నాయని స్థానికులు తెలిపారు. స్పీడ్ బ్రేకర్లపై తెలుపు రంగు (వైట్ లైన్స్) లేకపోవడం వల్ల ప్రమాదాల ముప్పు మరింత అధికమవుతోందని పేర్కొన్నారు.ముఖ్యంగా ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ ముందు, కార్మెల్ కాన్వెంట్ హైస్కూల్ సమీపంలో, బస్ స్టాండ్ పరిసరాల్లో ఉన్న స్పీడ్ బ్రేకర్లకు వెంటనే వైట్ లైన్స్ వేయడంతో పాటు ప్రతిబింబించే హెచ్చరిక బోర్డులు



ఏర్పాటు చేయాలని రోడ్లు--భవనాల శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులను వాహనదారులు కోరుతున్నారు.ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రమాదాలు సంభవించే ముందే అధికారులు స్పందించి స్పీడ్ బ్రేకర్లను స్పష్టంగా కనిపించేలా తెలుపు రంగుతో గుర్తులు వేయాలని, అవసరమైన హెచ్చరిక సూచికలు ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు.

# ధూపదీప నైవేద్య అర్చకుల సమస్యలపై మంత్రి కొండా సురేఖతో తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ భేటీ

- దూప దీప అర్చకులకు ఉద్యోగ భద్రత కల్పించాలి: మంత్రి కొండా సురేఖకు వినతి
- 'స్కీమ్' పదం తొలగింపుపై అసెంబ్లీలో తీర్మానం: కొండా సురేఖ
- అర్చకుల వేతనాల సమస్యపై వెంటనే అధికారులతో మంత్రి చర్చ
- 6,540 దేవాలయాల అర్చకులకు ఉద్యోగ భద్రత కోరిన జేఏసీ
- ధూపదీప నైవేద్య అర్చకుల డిమాండ్లపై సానుకూలంగా స్పందించిన మంత్రి
- అర్చకుల గౌరవ భృతి ప్రతి నెల



5వ తేదీలోగా చెల్లించాలని విజ్ఞప్తి

- తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ : గంగు ఉపేంద్ర శర్మ

**హనుమకొండ జూలై 10(జనసముద్రం)**
తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖను శుక్రవారం జూబ్లీహిల్స్‌లోని ఆమె నివాసంలో తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్, తెలంగాణ ధూపదీప నైవేద్య అర్చక సమాఖ్య గౌరవ అధ్యక్షుడు గంగు ఉపేంద్ర శర్మ మర్యాదపూర్వకంగా కలిసి ధూపదీప నైవేద్య అర్చకుల సమస్యలను వివరించారు.ఈ సందర్భంగా రాష్ట్రంలోని 6,540 దేవాలయాల్లో గ్రామీణ ప్రాంతాల్లో సేవలందిస్తున్న ధూపదీప నైవేద్య అర్చకులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ప్రస్తుతం అమలులో ఉన్న "ధూపదీప నైవేద్య స్కీమ్"లోని "స్కీమ్" అనే పదాన్ని తొలగించి, దేవాదాయ శాఖలో పూర్తిస్థాయిలో విలీనం చేసి గ్రూప్ ఆఫ్ టెంపుల్స్గా గుర్తించాలని, అలాగే వారికి 1999 పీఆర్సీ (పి ఆర్ సి) ప్రయోజనాలు వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా ధూపదీప నైవేద్య అర్చకులకు ప్రతినెల గౌరవ భృతి 5వ తేదీలోగా అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు.దీనిపై మంత్రి కొండా సురేఖ సానుకూలంగా స్పందించారు. ధూపదీప నైవేద్య అర్చకులు ఆయా దేవాలయాల్లో నిబద్ధతతో సేవలందించాలని, రాజకీయాలకు దూరంగా ఉండాలని సూచించారు."స్కీమ్" అనే పదాన్ని తొలగించే అంశాన్ని రాష్ట్ర మంత్రివర్గంలో చర్చించి, ముఖ్యమంత్రితో సంప్రదింపులు జరిపి, అసెంబ్లీ సమావేశాల్లో తీర్మానం తీసుకురావడానికి ప్రయత్నిస్తామని తెలిపారు.అలాగే అర్చకుల గౌరవ భృతి చెల్లింపుల సమస్యపై వెంటనే దేవాదాయ శాఖ కమిషనర్‌తో పాటు ఆర్థిక శాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని సూచించినట్లు మంత్రి వెల్లడించారు.

# వినాయకనగర్ డివిజన్‌కు మరో అభివృద్ధి కానుక -- కమ్యూనిటీ హాల్, బోర్‌వెల్ ప్రారంభం

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ జులై 10**
మల్కాజిగిరి నియోజకవర్గంలోని వినాయకనగర్ డివిజన్‌లో ప్రజల చిరకాల అవసరాలను తీర్చే దిశగా నిర్మించిన నూతన కమ్యూనిటీ హాల్ మరియు బోర్‌వెల్‌ను మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని, ప్రతి డివిజన్‌లో అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటామని పేర్కొన్నారు.
అనంతరం కమ్యూనిటీ హాల్, బోర్‌వెల్ నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరిని అభినందిస్తూ, ప్రజా సంక్షేమం మరియు ప్రాంత అభివృద్ధే తమ ప్రాధాన్యమని స్పష్టం చేశారు.



ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి అధ్యక్షులు మల్లారెడ్డి, మాజీ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి, ఆర్.కే. శ్రీనివాస్, గోపు రమణ రెడ్డి, వి.కే. మహేష్, బాలచందర్ గౌడ్, మహిపాల్ రెడ్డి, వాసంశెట్టి శ్రీనివాస్, ప్రసన్న, నవీన్, మంగేష్, గోపాలకృష్ణ, ఓం ప్రకాష్, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్.ఐ.ఆర్, ప్రక్రియను వేగవంతం చేసి గడువులోగా పూర్తి చేయాలి,

- సిఎంఆర్ సరఫరాలో జాప్యానికి తావులేకుండా చర్యలు చేపట్టాలి
- మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 10,2026: మంచిర్యాల**
జిల్లాలో ఎస్.ఐ.ఆర్, ప్రక్రియను వేగవంతం చేసి గడువులోగా పూర్తి చేయాలని మంచిర్యాల జిల్లా అదనపు (రెవెన్యూ) వి.రాములు అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ , ప్రక్రియ పురోగతిని సమీక్షించారు. సంబంధిత జి.పి.ఓ.లు , బి.ఎల్.ఓ.లు , బి.ఎల్.ఓ. సూపర్‌వైజర్లు, అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనుల పురోగతిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్( రెవెన్యూ) వి. రాములు, మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్, ప్రక్రియను మరింత వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్యూమరేషన్ ప్రక్రియను



పూర్తిగా డిజిటలైజ్ చేయడంతో పాటు, సమాచార నమోదు, సేకరణలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అత్యంత ఖచ్చితత్వంతో విధులు నిర్వహించాలని సూచించారు. ప్రతి దశలో నాణ్యతను పాటిస్తూ నిర్ణీత కాలపరిమితిలో పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. మందమర్రి మండలం అందుగులపేట గ్రామంలోని వాసవి రైస్ మిల్లు, లక్ష్మీ గణపతి రైస్ మిల్, అంబికా సాయి రైస్ మిల్లులను తనిఖీ చేశారు. మిల్లింగ్ కార్యకలాపాలను తక్షణమే ప్రారంభించి, కస్టమ్ మిల్డ్ రైస్ ను ప్రభుత్వానికి సకాలంలో అందజేయాలని రైస్ మిల్లుల నిర్వాహకులను ఆదేశించారు. సిఎంఆర్ ప్రక్రియను వేగవంతం చేసి, ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా బియ్యం సరఫరా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని, ఇకపై ఎలాంటి జాప్యానికి తావు లేకుండా మిల్లింగ్ ప్రక్రియను పూర్తి చేసి సిఎంఆర్‌ను సకాలంలో అందజేయాలని సూచించారు.అనంతరం మంచిర్యాల మండల



తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్, జి.పి.ఓ.లు, బి.ఎల్.ఓ.లు, ఎస్ఐఆర్ ప్రక్రియలో పాల్గొంటున్న ఇతర అధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి జరుగుతున్న పనుల పురోగతిని పరిశీలించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేసి పెండింగ్‌లో ఉన్న కార్యకలాపాలను సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో సేకరిస్తున్న సమాచారాన్ని స్పష్టంగా నమోదు చేయడంతో పాటు ఎన్యుమరేషన్ ప్రక్రియను డిజిటలైజ్ చేయాలని సూచించారు. డేటా సేకరణలో పారదర్శకత, నాణ్యతను పాటించాలని, ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేయాలని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా ఎలాంటి జాప్యం లేకుండా ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కార్యాలయ అధికారులు, సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అన్యాయం చేస్తే సహించేది లేదు.





- గోద్రెజ్ పామాయిల్ యాజమాన్యంపై మండిపడ్డ రైతులు

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 10 ద్వారకాతిరుమల ప్రతినిధి.**
గెలల గ్రేడింగ్ పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేయడం తగదని, ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను కంపెనీ యాజమాన్యం గౌరవించాలని పామాయిల్ రైతులు డిమాండ్ చేశారు. ద్వారకాతిరుమల మండలం, తిమ్మాపురం గ్రామంలో పామాయిల్ రైతు సంఘం ఆధ్వర్యంలో గోద్రెజ్ పామాయిల్ ఫ్యాక్టరీ ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో రైతులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. "మేము ఎంతో శ్రమించి నాణ్యమైన పంటను పండిస్తున్నాం. కంపెనీకి మంచి దిగుబడిని అందిస్తున్నప్పటికీ, ఫ్యాక్టరీ యాజమాన్యం గ్రేడింగ్ పేరుతో కోతలు విధిస్తూ రైతులకు ఆర్థికంగా అన్యాయం చేస్తోంది" అని ఆరోపించారు. ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా కంపెనీ యాజమాన్యం కోర్టుకు వెళ్లడాన్ని వారు తీవ్రంగా తప్పుబట్టారు. ఈ ధోరణి రైతులకు, కంపెనీకి మధ్య ఉన్న సయోధ్యను దెబ్బతీస్తుందని, ఇప్పటికైనా ఆ ప్రక్రియను విరమించుకుని, రైతులకు మేలు చేసేలా నిర్ణయాలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.రైతుల ఆవేదనను ఆలకించిన గోద్రెజ్ పామాయిల్ ఫ్యాక్టరీ ప్రతినిధి నవనీత్ స్పందిస్తూ.. రైతులు లేవనెత్తిన సమస్యలను తాము తీవ్రంగా పరిగణిస్తున్నామని తెలిపారు. రైతుల సమస్యలన్నింటినీ ఫ్యాక్టరీ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో పామాయిల్ రైతు సంఘం అధ్యక్షులు మరియు ద్వారకాతిరుమల ట్రస్ట్ బోర్డ్ మెంబర్ చింతమనేని హనుమంతరావు, సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు, రైతు నాయకులు మాసిరెడ్డి హరిబాబు, అక్కిసెట్టి సుధాకర్, మాజీ జెడ్పిటిసి సభ్యులు దేవరపల్లి వీరాస్వామి చౌదరి పాల్గొన్నారు. ద్వారకాతిరుమల మండలంలోని వివిధ గ్రామాల నుంచి భారీ సంఖ్యలో రైతులు హాజరై తమ నిరసనను తెలియజేశారు.

# అంగన్వాడీ చిన్నారులకు యూనిఫాంల పంపిణీ చేసిన కౌన్సిలర్ మిండా హరిబాబు

**జనసముద్రంన్యూస్ అశ్వరావుపేట**
మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో అంగన్వాడీ చిన్నారులకు యూనిఫాంల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు కౌన్సిలర్ మిండా హరిబాబు ముఖ్య అతిథిగా పాల్గొని చిన్నారులకు యూనిఫాంలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మిండా హరిబాబు మాట్లాడుతూ, చిన్నారుల సమగ్ర అభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి అర్హులైన చిన్నారికి చేరేలా కృషి చేయాలని, చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారం, విద్య విషయంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. యూనిఫాం ద్వారా పిల్లల్లో క్రమశిక్షణ, సమానత్వ భావన, విద్యపై ఆసక్తి పెరుగుతుందని పేర్కొన్నారు.
వార్డులో చిన్నారుల సంక్షేమం, విద్యాభివృద్ధికి అవసరమైన కార్యక్రమాలకు ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందని హరిబాబు హామీ ఇచ్చారు. చిన్నారులు ఉన్నత లక్ష్యాలను సాధించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.



ఈ కార్యక్రమంలో రాజ్‌కుమార్, దయాకర్, సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని కరుణా,రాంబాబు,శేఖర్, మస్తాన్, బాలాజీ, అంగన్వాడీ విజయవంతం చేశారు.

# పత్తిలో సూక్ష్మధాతు లోపాల నివారణపై క్షేత్రస్థాయి డెమో

**అర్ధవీడు జూలై 10 ( జన సముద్రం న్యూస్,)**
అర్ధవీడు మండలంలోని పెద్దకందుకూరు గ్రామంలో రైతు సుర రాజగోపాల్ రెడ్డి పత్తి పొలం లో సూక్ష్మధాతు లోపాల నివారణ చర్యలపై క్షేత్రస్థాయి డెమో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి జి. శివగంగ ప్రసాద్ మాట్లాడుతూ పత్తి పంటలో సాధారణంగా




మెగ్నీషియం లోపం ఏర్పడుతుందని, దీని వల్ల పంట ఎదుగుదలపై ప్రతికూల ప్రభావం పడుతుందని తెలిపారు. మెగ్నీషియం లోపాన్ని నివారించేందుకు ఒక కిలో మెగ్నీషియం సల్ఫేట్‌ను 200 లీటర్ల నీటిలో కలిపి ఎకరానికి పిచికారీ చేయాలని రైతులకు సూచించారు. ఈ డెమో కార్యక్రమానికి అవసరమైన ఇన్‌పుట్‌ను సంబంధిత రైతుకు ఉచితంగా అందజేశారు.
ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి. శివగంగ ప్రసాద్, వీఏఏ రంగనాయకులు పాల్గొని రైతులకు పంట యాజమాన్యంపై పలు సూచనలు చేశారు.

## ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు ప్రజాస్వామ్య రక్షణకు ఒక్క వజ్రాయుధం

- ఓటు కోల్పోతే... ప్రజాస్వామ్యంలో మీ విలువ కోల్పోయినట్టే...
- జూలై 14లోపు ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించి ఓటు హక్కును కాపాడుకోండి.. టీడీపీ సీనియర్ నాయకులు యాగంటి మల్లిఖార్జునరావు

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, జూలై 10;**

"ప్రజాస్వామ్యానికి అసలైన బలం ప్రజల ఓటు. ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండటం దేశ భవిష్యత్తుకు అత్యంత కీలకం. ఓటు హక్కును కాపాడుకోవడం ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధ బాధ్యత" యాగంటి అన్నారు.

మాచర్ల పట్టణంలోని రైల్వే స్టేషన్ లో వున్న సచివాలయాన్ని శుక్రవారం సందర్శించిన ఆయన, అక్కడి బీఎల్ఓలతో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు... అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, జూలై 14వ తేదీలోపు ప్రతి అర్హుడైన ఓటరు ఎన్యూమరేషన్ ఫారాన్ని పూర్తి చేసి సంబంధిత బీఎల్ఓలకు అందజేసి తమ ఓటు హక్కును




కొనసాగించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు వెన్నెముక ఓటు  ఆ ఓటు హక్కును ప్రతి ఒక్కరూ కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని తెలుగుదేశం పార్టీ ఆ బాధ్యత వుంది అని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘాల ఆదేశాల మేరకు చేపట్టిన ఈ సర్ కార్యక్రమం అత్యంత కీలకమైనదని తెలిపారు. జూలై 14వ తేదీ లోగా ప్రతి ఇంటికి వెళ్లి బిఎల్ఓ లు ఇచ్చే ఇనుమురేషన్ ఫార్మ్ ను ప్రతి కుటుంబ సభ్యుడు తప్పనిసరిగా నింపాలని సూచించారు."గత వైసీపీ పాలనలో రాజకీయ కక్షతో వేలాది మంది ఓట్లను అక్రమంగా తొలగించారు. మళ్లీ అలాంటి అన్యాయం జరగకుండా ఉండాలంటే ఇప్పుడు మనం అప్రమత్తంగా ఉండాలి. 18 ఏళ్లు నిండిన ప్రతి యువకుడు, ప్రతి కుటుంబంలోని సభ్యుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూసుకోవాలి. ఒకవేళ పేరు లేకపోతే వెంటనే బిఎల్ఓ కు  దరఖాస్తు చేసుకోవాలి" అని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యం బతకాలంటే ప్రతి ఓటు లెక్కలో ఉండాలి.లి మన హక్కుల కోసం, మన పిల్లల భవిష్యత్తు కోసం ఈ అవకాశాన్ని వదులుకోవద్దు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించి, ఈ కార్యక్రమాన్ని 100% విజయవంతం చేయాలి" అని యాగంటి మల్లికార్జునరావు పిలుపునిచ్చారు. ఓటు అనేది ఒక సాధారణ గుర్తింపు కాదు... అది రాజ్యాంగం ద్వారా ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి ఇచ్చిన ఒక్క వజ్రాయుధం...ఒక్కో ఓటు దేశ దిశను నిర్ణయించే శక్తి కలిగి ఉంటుంది. కాబట్టి ప్రతి కుటుంబం అప్రమత్తంగా ఉండి, తమ పేర్లు ఓటరు జాబితాలో ఉన్నాయో లేదో ధృవీకరించుకోవాలి. అవసరమైన ఫారాలను గడువులోగా సమర్పించి ఓటు హక్కును పరిరక్షించుకోవాలి" అని ఆయన అన్నారు... ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి పౌరుడు బాధ్యతతో ముందుకు రావాలని, ఓటు హక్కు విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వొద్దని అని యాగంటి ప్రజలకు విజ్ఞప్తి చేశారు... జులై 21వ తారీఖునా ప్రకటించే ముసాయిధి ఓటర్ లిస్ట్ లో మీ ఓటు లేకపోతే మీరు ఓటు హక్కు కోల్పోయినట్టే అని వెల్లడించారు. సమయం కేవలం నాలుగు రోజులు మాత్రమే ఉంది కాబట్టి అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు కల్పించడానికి బిఎల్వోలు,బిఎల్ఎలు లు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమెర దుర్గారావు, బండ్ల శ్రీనివాసరావు, స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు బోధన నైపుణ్యాలతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి,

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 10, 2026:**

ఉపాధ్యాయులు తమ బోధన నైపుణ్యాలను నిరంతరం పెంపొందించుకోవడం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించవచ్చని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్రం ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులకు నిర్వహించిన సమగ్ర ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో వివిధ సబ్జెక్టుల ఉపాధ్యాయులు తమ బోధన నైపుణ్యాలను కాలానుగుణంగా మెరుగుపరుచుకోవాలని, భౌతిక శాస్త్ర బోధనలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించి విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలని తెలిపారు. శిక్షణ కార్యక్రమాల ద్వారా ఉపాధ్యాయులు తమ వృత్తి నైపుణ్యాలను మరింత అభివృద్ధి చేసుకోవాలని, సమగ్ర విద్య అభ్యసన కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని ఆధునిక బోధన పద్ధతులను అలవర్చుకోవాలని



తెలిపారు. ఉపాధ్యాయులు చెప్పిన దానికంటే విద్యార్థులు చూస్తూ నేర్చుకుంటారని, ప్రతి విద్యార్థికి డిజిటల్ లిటరసీపై అవగాహన కల్పించడంతో పాటు విద్యార్థులతో ప్రయోగాలు చేయిస్తూ, కృత్యాధార బోధన ద్వారా అభ్యసనాన్ని ఆసక్తికరంగా తీర్చిదిద్దాలని తెలిపారు. విద్యార్థులలో సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యాలు, శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, సరిపడా ఉపాధ్యాయులను నియమించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని ప్రాథమిక, ప్రాథమిక ఉన్నత, ఉన్నత పాఠశాలలో తరగతి గదులు, త్రాగునీరు, విద్యుత్, ప్రహరీ గోడ, మూత్రశాలలు వంటి అనేక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని, ప్రైవేట్ పాఠశాలల



నుండి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చేరుతున్నారని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి క్రమం తప్పకుండా విద్యార్థులు పాఠశాలకు హాజరయ్యేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, ఆదర్శ పాఠశాలలు, గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పూర్తి స్థాయిలో ఉందని, ఖాళీగా ఉన్న చోట విద్యార్థుల సంఖ్య పెంపొందించేలా కృషి చేయాలని తెలిపారు. విద్యాశాఖ జిల్లా, మండల అధికారులు క్రమం తప్పకుండా తమ పరిధిలోని పాఠశాలలను పర్యవేక్షిస్తారని, వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాల సాధన దిశగా ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు ప్రజాస్వామ్య రక్షణకు ఒక్క వజ్రాయుధం. యాగంటి..

- ఓటు కోల్పోతే... ప్రజాస్వామ్యంలో మీ విలువ కోల్పోయినట్టే... యాగంటి..!
- జూలై 14లోపు ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించి ఓటు హక్కును కాపాడుకోండి.. -- టీడీపీ సీనియర్ నాయకులు యాగంటి మల్లికార్జున రావు..

**జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి జులై 10**

మాచర్ల: "ప్రజాస్వామ్యానికి అసలైన బలం ప్రజల ఓటు. ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండటం దేశ భవిష్యత్తుకు అత్యంత కీలకం. ఓటు హక్కును కాపాడుకోవడం ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధ బాధ్యత" యాగంటి అన్నారు...ఈరోజు మాచర్ల పట్టణంలోని రైల్వే స్టేషన్ లో వున్నా సచివాలయాన్ని సందర్శించిన ఆయన, అక్కడి బీఎల్ఓలతో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు... అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, జూలై 14వ తేదీలోపు ప్రతి అర్హుడైన ఓటరు ఎన్యూమరేషన్ ఫారాన్ని పూర్తి చేసి సంబంధిత బీఎల్ఓలకు అందజేసి తమ ఓటు హక్కును కొనసాగించుకోవాలని పిలుపునిచ్చారు...



ప్రజాస్వామ్య వ్యవస్థకు వెన్నెముక ఓటు  ఆ ఓటు హక్కును ప్రతి ఒక్కరూ కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని తెలుగుదేశం పార్టీ ఆ బాధ్యత వుంది అని అన్నారు....

కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘాల ఆదేశాల మేరకు చేపట్టిన ఈ సర్ కార్యక్రమం అత్యంత కీలకమైనదని తెలిపారు. జూలై 14వ తేదీ లోగా ప్రతి ఇంటికి వెళ్లి బిఎల్ఓ లు ఇచ్చే ఇనుమురేషన్ ఫార్మ్ ను ప్రతి కుటుంబ సభ్యుడు తప్పనిసరిగా నింపాలని సూచించారు.

"గత వైసీపీ పాలనలో రాజకీయ కక్షతో వేలాది మంది ఓట్లను అక్రమంగా తొలగించారు. మళ్లీ అలాంటి అన్యాయం జరగకుండా ఉండాలంటే ఇప్పుడు మనం అప్రమత్తంగా ఉండాలి. 18 ఏళ్లు నిండిన ప్రతి యువకుడు, ప్రతి కుటుంబంలోని సభ్యుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూసుకోవాలి. ఒకవేళ పేరు లేకపోతే వెంటనే బిఎల్ఓ కు  దరఖాస్తు చేసుకోవాలి" అని స్పష్టం చేశారు...

"ప్రజాస్వామ్యం బతకాలంటే ప్రతి ఓటు లెక్కలో ఉండాలి. మన హక్కుల కోసం, మన పిల్లల భవిష్యత్తు కోసం ఈ అవకాశాన్ని వదులుకోవద్దు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించి, ఈ కార్యక్రమాన్ని 100% విజయవంతం చేయాలి" అని యాగంటి మల్లికార్జున రావు గారు



పిలుపునిచ్చారు...

"ఓటు అనేది ఒక సాధారణ గుర్తింపు కాదు... అది రాజ్యాంగం ద్వారా ప్రజాస్వామ్యాని కాపాడడానికి ఇచ్చిన ఒక్క వజ్రాయుధం...ఒక్కో ఓటు దేశ దిశను నిర్ణయించే శక్తి కలిగి ఉంటుంది. కాబట్టి ప్రతి కుటుంబం అప్రమత్తంగా ఉండి, తమ పేర్లు ఓటరు జాబితాలో ఉన్నాయో లేదో ధృవీకరించుకోవాలి. అవసరమైన ఫారాలను గడువులోగా సమర్పించి ఓటు హక్కును పరిరక్షించుకోవాలి" అని ఆయన అన్నారు... ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి పౌరుడు బాధ్యతతో ముందుకు రావాలని, ఓటు హక్కు విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వొద్దని అని యాగంటి ప్రజలకు  విజ్ఞప్తి చేశారు... జులై 21వ తారీఖునా ప్రకటించే ముసాయిధి ఓటర్ లిస్ట్ లో మీ ఓటు లేకపోతే మీరు ఓటు హక్కు కోల్పోయినట్టే అని వెల్లడించారు..సమయం కేవలం నాలుగు రోజులు మాత్రమే ఉంది కాబట్టి అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు కల్పించడానికి  బిఎల్వోలు,బిఎల్ఎలు లు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు..

ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమెర దుర్గారావు గారు ,స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు...

## కులమతాలకు అతీతంగా మానవత్వానికి నిలువెత్తు ప్రతిరూపం గుంటక తిరుపతిరెడ్డి

- వైఎస్సార్ జయంతి వేడుకల్లో సామాజిక ఐక్యతకు నిదర్శనం

**మరపగుంట్ల, జూలై 10 (జన సముద్రం న్యూస్)**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు వెలిగండ్ల మండలం మరపగుంట్ల గ్రామంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా వైస్ ప్రెసిడెంట్, వెలిగండ్ల మండల జడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా గుంటక తిరుపతిరెడ్డి మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజా సంక్షేమానికి



జీవితాన్ని అంకితం చేసిన మహానాయకుడని కొనియాడారు. ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, 108 అంబులెన్స్ సేవలు, జలయజ్ఞం వంటి సంక్షేమ పథకాలతో ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు.

అనంతరం కేక్ కట్ చేసి దళిత నాయకులకు స్వయంగా తినిపిస్తూ సామాజిక సమానత్వం, సోదరభావాన్ని చాటిచెప్పారు.

మరపగుంట్ల గ్రామ వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బద్దిపూడి ప్రభుదాస్ మాట్లాడుతూ, గుంటక తిరుపతిరెడ్డి కుల, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరినీ సమానంగా గౌరవిస్తూ, దళిత సోదరుల సుఖదుఃఖాల్లో భాగస్వామి అవుతున్నారని అన్నారు. మానవత్వం, మంచితనం, సామాజిక ఐక్యతకు ఆయన నిలువెత్తు ప్రతిరూపమని కొనియాడుతూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అర్హులైన ఏ వ్యక్తి ఓటును కోల్పోవద్దు,




- మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిన్నింటి రఘు నాథ్ రెడ్డి,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జులై 10:**

భారతదేశ ఎన్నికల సంఘం తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన సమగ్ర ఓటర్ సర్వే లో భాగంగా అర్హులైన ఏ ఒక్క వ్యక్తి కూడా ఓటు హక్కు కోల్పోకుండా చూడవలసిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల పైన ఉందని మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిన్నింటి రఘునాథరెడ్డి అన్నారు, శుక్రవారం రోజున జైపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా విశ్వంభర్ రెడ్డి, ఆధ్వర్యంలో మండలంలోని శెట్టి పల్లి, బెజ్జాల, గ్రామాల్లో జరుగుతున్న సమగ్ర ఓటరు సర్వే ప్రక్రియను స్థానిక నాయకులతో కలసి పరిశీలించారు, మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నాయకులకు క్షేత్రస్థాయిలో శిక్షణ ఇచ్చి అర్హులైన ఓట్లను కోల్పోకుండా చూడవలసిన బాధ్యతను అప్పచెప్పిందని, తప్పకుండా ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త, క్షేత్రస్థాయిలో పనిచేయాలని సూచించారు, జైపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్ల విశ్వంభర్ రెడ్డి, మాట్లాడుతూ సమగ్ర ఓటర్ సర్వే (2026) జైపూర్ మండలంలో ని అన్ని గ్రామాల్లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్యవేక్షిస్తున్నట్టు, ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తూ ముందుకు వెళ్తున్నట్టు తెలిపారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వేముల రవి గౌడ్, జైపాల్ గౌడ్, వేముల రాజనర్సయ్య, మంతెన లక్ష్మణ్, పండుగ రాజన్న, కాసిపేట సతీష్, అంబల్ల రవీందర్ రెడ్డి, పాల్గొన్నారు

## ప్రముఖ పారిశ్రామికవేత్త బిజెపి నాయకులు మేకల సతీష్ ను కలిసిన సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆకుల రఘు

**నరసాపురం జులై 10 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**

పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురం పట్టణంలో నెంబర్ వన్ ప్రముఖ పారిశ్రామికవేత్త నరసాపురం నియోజకవర్గం సీనియర్ బిజెపి నాయకులు. మేకల సతీష్ మరియు అన్విది శారీహౌస్ సీ.ఈ.వో కాశి అన్నపూర్ణ దంపతులని గురువారం మర్యాద పూర్వకంగా  నర్సాపురం టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆకుల రఘు. మరియు ఎస్సై ప్రేమ్ రాజ్ కలసి పూల బొకేలతో  మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నరసాపురంలో నెంబర్ వన్ ప్రముఖ పారిశ్రామికవేత్త , నరసాపురం నియోజకవర్గం బిజెపి సీనియర్ నాయకులు మేకల సతీష్ మాట్లాడుతూ నరసాపురంలో పోలీస్ వారికి ఎప్పుడు మా సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. నరసాపురం పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆకుల రఘు, పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ ప్రేమ్ రాజ్ స్వయంగా తమ ఇంటికి వచ్చి మర్యాదపూర్వకంగా కలవడం మాకు ఎంతో ఆనందదాయకంగా ఉందని తెలిపారు. పోలీసు వారికి మా నుండి ఎప్పుడు సంపూర్ణ



సహకారం ఎల్లవేళలా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. నరసాపురం పట్టణ ప్రజలకు విశిష్టమైన సేవలు అందించి ప్రజలలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని మేకల సతీష్ ఆకాంక్షించారు.

## ఉత్తరాది ఉపాధ్యాయుల తెలుగు పరీక్ష పారదర్శకంగా జరగాలి- కలెక్టర్ జోక్యం కోరిన గంగాధర్

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్.తేది జూలై 10**

అల్లూరి సీతారామరాజు జిల్లాలోని చింతపల్లి, పాడేరు, అరకు వ్యాలీ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ఉత్తరాది ఉపాధ్యాయులకు ఈ నెల 15న నిర్వహించనున్న తెలుగు భాషా నైపుణ్య అర్హత పరీక్షను పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిటీ జిల్లా కన్వీనర్,రాష్ట్ర ఇన్చార్జి గంగాధర్ రీమల అన్నారు . గిరిజన విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే కీలకమైన ఈ పరీక్షలో ఎలాంటి అక్రమాలు, మాస్ కాపీయింగ్ తావులేకుండా జిల్లా కలెక్టర్ ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని ఆయన కోరారు.చింతపల్లి, పాడేరు, అరకు వ్యాలీ పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాల నిఘా, ఫ్లయింగ్ స్క్వాడ్లు, స్వతంత్ర పరిశీలకులను నియమించి పరీక్షను నిష్పాక్షికంగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. పరీక్షా నియంత్రణ అధికారులుగా వ్యవహరించే అధికారులు ఎలాంటి పక్షపాతం లేకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ పరీక్షను కేవలం ఒక సాధారణ అర్హత పరీక్షగా కాకుండా గిరిజన విద్యార్థుల విద్యా హక్కులను పరిరక్షించే కీలక ప్రక్రియగా ప్రభుత్వం



పరిగణించాలని అన్నారు.తెలుగు భాషలో అర్హత సాధించిన ఉపాధ్యాయులకే తరగతి బోధన బాధ్యతలు అప్పగించాలని, పరీక్షా ఫలితాలను కూడా పారదర్శకంగా వెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు. పరీక్షలో ఎలాంటి అవకతవకలు చోటుచేసుకున్నా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. గిరిజన విద్యార్థుల భవిష్యత్తుతో రాజీ పడకుండా ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం బాధ్యతాయుతంగా వ్యవహరిస్తేనే ఏకలవ్య పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపడి విద్యార్థులకు న్యాయం జరుగుతుందని రీమల గంగాధర్ పేర్కొన్నారు.

## ఎస్ఐఆర్ కార్యక్రమానికి ప్రజలు సహకరించాలి

- గడువు ముగియడానికి నాలుగు రోజులే అప్రమత్తంగా ఉండండి తహసీల్దార్ వెంకటేశ్వర్లు

**రామాపురం జన సముద్రం న్యూస్ జూలై 10**



రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమానికి రామాపురం మండల ప్రజలు పూర్తి సహకారం అందించాలని తహసీల్దార్ వెంకటేశ్వర్లు కోరారు. శుక్రవారం రామాపురం మండలం నల్లగుట్టపల్లి గ్రామపంచాయతీ పరిధిలో బీఎల్ఓలు నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ప్రక్రియను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ, ఎస్ఐఆర్ కార్యక్రమానికి గడువు ముగియడానికి మరో నాలుగు రోజులు మాత్రమే మిగిలి ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జూలై 11వ తేదీలోపు ఎస్ఐఆర్ ఫారాలను పూర్తిగా నింపి బీఎల్ఓలకు అందజేయాలని అధికారులకు సూచించారు.అనంతరం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, ఇంటి వద్దకు వచ్చే బీఎల్ఓలు, ఇతర అధికారులకు అవసరమైన పత్రాలను అందజేసి ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజలను కోరారు. గ్రామాల్లో నివసిస్తున్న వారితో పాటు ఇతర ప్రాంతాల్లో ఉన్న కుటుంబ సభ్యులు, బంధువులకు కూడా సమాచారం అందించి గడువులోపు ఫారాలు సమర్పించేలా చూడాలని సూచించారు.ఈ నెల 14వ తేదీ ఎస్ఐఆర్ కార్యక్రమానికి చివరి తేదీ కావడంతో ప్రతి ఓటరు తమ ఓటరు వివరాలను ఒకసారి పరిశీలించుకుని, అవసరమైన ఫారాలను తప్పనిసరిగా సమర్పించాలని తెలిపారు. ఓటు హక్కు ప్రతి పౌరుడికి అత్యంత విలువైన హక్కు కాబట్టి ఎవరూ నిర్లక్ష్యం చేయకుండా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఎస్ఐఆర్ ఫారాలను సమర్పించని వారి పేర్లు డ్రాఫ్ లిస్టులో  కూడా ఉండదని, అందువల్ల ప్రతి అర్హత కలిగిన ఓటరు గడువులోపు ప్రక్రియను పూర్తి చేసి అధికారులకు సహకరించాలని తహసీల్దార్ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.

# ఉత్తరాది టీచర్ల తెలుగు పరీక్షపై తల్లిదండ్రుల ఆందోళన.

**•గిరిజన విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా తెలుగు భాషా అర్హత పరీక్షను పారదర్శకంగా నిర్వహించాలని విజ్ఞప్తి.**

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్.తేది జూలై 10**

అల్లూరి సీతారామరాజు జిల్లాలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన రెగ్యులర్ ఉపాధ్యాయులకు నిర్వహించనున్న తెలుగు భాషా నైపుణ్య (అర్హత) పరీక్షపై గిరిజన విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తు, మాతృభాషలో నాణ్యమైన బోధన దృష్ట్యా ఈ పరీక్షను పూర్తిగా నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించాలని వారు అధికారులను కోరుతున్నారు.



2023–24 విద్యా సంవత్సరంలో ఉత్తరాది రాష్ట్రాల నుంచి ఏకలవ్య పాఠశాలలకు నియమితులైన ఉపాధ్యాయులకు స్థానిక భాషా నైపుణ్యాన్ని పెంపొందించేందుకు ఎన్ఇఎస్టిఎస్ మరియు ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాసంస్థల సంఘం సంయుక్తంగా తెలుగు భాషా నైపుణ్య పరీక్షను నిర్వహిస్తుందని,ఈ పరీక్షలో ఉత్తీర్ణులైతే సంబంధిత ఉపాధ్యాయుల ప్రొబేషన్ ప్రక్రియ పూర్తవుతుందని కనుక చింతపల్లిలో జరగనున్న ఈ పరీక్షలో ఎలాంటి అక్రమాలకు, మాస్ కాపీయింగ్‌కు తావులేకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని తల్లిదండ్రులు విజ్ఞప్తి చేశారు. పరీక్షలో నిజమైన అర్హత కలిగిన ఉపాధ్యాయులే ఉత్తీర్ణులు కావడం ద్వారా గిరిజన విద్యార్థులకు మాతృభాషలో సమర్థవంతమైన బోధన అందుతుందని వారు అభిప్రాయపడ్డారు.

ప్రస్తుతం జిల్లాలో పనిచేస్తున్న కొందరు ఉత్తరాది ఉపాధ్యాయులకు తెలుగు మాట్లాడటం, చదవడం, అర్థం చేసుకోవడం వంటి అంశాల్లో ఇబ్బందులు ఉన్నాయని తల్లిదండ్రులు చెబుతున్నారు. దీనివల్ల విద్యార్థులతో సమర్థవంతమైన సంభాషణ జరగకపోవడంతో పాటు బోధనపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.తెలుగు రాష్ట్రంలో విధులు నిర్వహించే ఉపాధ్యాయులకు తెలుగు భాషపై కనీస ప్రావీణ్యం తప్పనిసరి కావాలని, ఈ పరీక్ష ద్వారా వారు స్థానిక భాషను నేర్చుకుని గిరిజన విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో సత్సంబంధాలు పెంపొందించుకుంటారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రాంతీయ భాషలో సంభాషించే సామర్థ్యం పెరగడం వల్ల విద్యార్థుల అభ్యాస స్థాయి, ఆత్మవిశ్వాసం, విద్యా నాణ్యత మరింత మెరుగుపడుతుందని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాల పర్యవేక్షణ, పటిష్టమైన ఇన్విజిలేషన్, బయటి వ్యక్తుల ప్రవేశంపై నియంత్రణ వంటి చర్యలు చేపట్టాలని వారు కోరారు. పరీక్షను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించడం ద్వారా విద్యా వ్యవస్థపై ప్రజల విశ్వాసం మరింత బలపడుతుందని, గిరిజన విద్యార్థుల భవిష్యత్తుకు ఇది ఎంతో మేలు చేస్తుందని తల్లిదండ్రులు, స్థానికులు అభిప్రాయపడ్డారు.

# నేడు మద్దిరేవుల మారెమ్మ దేవత వార్షికోత్సవ మహోత్సవ కార్యక్రమం

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జూలై 10**





మండలంలోని మద్దిరేవుల గ్రామం వంకగడ్డ రాచపల్లి సమీపంలో వెలసిన శ్రీ శ్రీ మారెమ్మ దేవత వార్షికోత్సవం ను నేడు ఆలయ కమిటీ నిర్వహకులు, గ్రామస్తులు, భక్తుల నడుమ ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. నేడు ఉదయం వార్షికోత్సవ పూజలు, హోమం కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. భక్తులకు దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని భక్తులు, మహిళలు, గ్రామస్తులు హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ నిర్వహాలు తెలిపారు.శుక్రవారం ఆలయమును విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మద్దిరేవుల చిన్న రంగా రెడ్డి,దిలీప్ రెడ్డి, రాము రెడ్డి, మదన్ మోహన్ రాజు, సుబ్బరాజు, శ్రీనివాసులు, చక్రపాణి రెడ్డి, జగదీష్, భాస్కహార్ రెడ్డి, చెన్న కృష్ణారెడ్డి, మద్దిరేవుల హరినాథ రెడ్డి, నాగేంద్ర, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు మహాశయులకు విజ్ఞప్తి

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, జూలై 10;**

పల్నాడు జిల్లా సోదర సోదరీమణులైన ఓటర్ మహాశయులకు నా విజ్ఞప్తి. ఇటీవల భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) ప్రారంభమైన విషయం అందరికీ తెలిసిందే. అందులో భాగంగా ఒక్కొక్క ఓటరుకు రెండు గణన ఫారములు పంపిణీ చేయవలసి ఉండగా ఒక ఫారం మాత్రమే ఇవ్వడం జరిగింది ఇది మొత్తం పలనాడు జిల్లాలో జరిగిందో లేదో చెప్పలేక పోయినప్పటికీ చాలా వరకు ఎక్కువ భాగం ఒక్క ఫారం మాత్రమే ఇచ్చారని చెబుతున్నారు. రెండు ఫారములు తీసుకున్న వారు సర్ ప్రక్రియలో భాగంగా అడిగిన సమాచారం అంతా ఫారంలో నింపి ఒక ఫోటో, దానితోపాటు పుట్టిన తేదీని ధ్రువీకరించే ధ్రువీకరణ పత్రాన్ని జత చేసి ఒక ఫారం బిఎల్ఓ కి ఇచ్చి రెండవ ఫారం మీ దగ్గర ఉంచుకోవాలి. రేపటి రోజున ఓటర్ లిస్టులో నుండి పొరపాటున మీ ఓటు తీసివేతకు గురైతే అప్పుడు మీ వద్ద ఉన్న రెండవ ఫారం యొక్క అవసరం ఉండొచ్చు. అటువంటప్పుడు మీ దగ్గర ఉన్న రెండో ఫారం మీరు ఇచ్చిన డేటాను ధ్రువ పరుస్తుంది. పోయిన మీ ఓటును తిరిగి రాబట్టుకునే వీలవుతుంది కాబట్టి రెండో ఫారం మీ వద్దనే ఉండవలసిన అవసరం ఉంది. అందువలన మీకు కేటాయించబడిన బిఎల్ఓ లను అడిగి మరీ మీ ఫారం లను తీసుకుని భద్రపరచుకోవాలి. పల్నాడు జిల్లాలో సర్ ప్రక్రియ జరుగుతున్న పరిస్థితులను తెలియజేయుటకుగాను శుక్రవారం జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించి నేటి వరకు జరిగిన సర్ ప్రక్రియను, ఎంతవరకు జరిగింది అన్న విషయాన్ని తెలియజేశారు తెలియజేశారు. ఆ సమావేశంలో ఒక పార్టీ సభ్యులు లేచి బి ఎల్ ఓ లు రెండు ఫారంలో ఇవ్వవలసి ఉండగా ఒక ఫారం మాత్రమే ఇస్తున్నారు అని కలెక్టర్ కి తెలియజేయడం జరిగింది. అందుకు కలెక్టర్ ఈ విషయాన్ని నోట్ చేసుకొని రెండు ఫారాలు ఎందుకు ఇవ్వటం లేదో పరిశీలిస్తామని చెప్పడం జరిగింది. కాబట్టి ఓటర్ మహాశయులందరు తమకు చెందవలసిన రెండో సారమును తప్పకుండా బిఎల్ఓ దగ్గర నుండి తీసుకొని భద్రపరచుకోవలసిందిగా ఆంధ్రప్రదేశ్ పల్నాడు జిల్లా ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ పులిమల రూబెన్ కోరుచున్నారు.



**పులిమల రూబెన్,
పల్నాడు జిల్లా ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్**

# నరసాపురంలో రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

**నరసాపురం జులై 10
జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**



నరసాపురం స్తామస్ బ్రిడ్జి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో విజయవాడకు చెందిన కొల్లబత్తుల నాగేంద్రబాబు (26) మృతి చెందాడు. నరసాపురంలో తాతగారి ఇంట్లో ఉంటూ డ్రైవర్‌గా పనిచేస్తున్న నాగేంద్రబాబు గురువారం రాత్రి తన బుల్లెట్ బైక్‌పై వెళ్తుండగా ఎదురుగా వచ్చిన బోలెరో వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నాగేంద్రబాబు అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. యువకుడి మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.

# ఘట్కేసర్ గురుకుల కళాశాలను సందర్శించిన డి సి సి అధ్యక్షులు తోటకూర వజ్రష్ యాదవ్

**కీసర మండల్, మేడ్చల్ జిల్లా, జనసముద్రం న్యూస్. ఎస్ బాలకృష్ణ రెడ్డీ :**



ఉపాధ్యాయుల కొరత పై అధికారులతో చర్చ.. త్వరలో నే నియామకాలు చేపడతామని హామీ ఇచ్చారు.కళాశాలలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించి,ప్రిన్సిపాల్ తో పాటు ఘట్కేసర్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు బొక్క ప్రభాకర్ రెడ్డీ, మాజీ చైర్పర్సన్ మల్లి పావని జంగయ్య యాదవ్ తో సమావేశమై కళాశాల పరిస్థితులపై వివరాలు తెలుసుకున్నారు.

# గొర్లిమెట్ట, చిడిపల్లి పాఠశాలల దుస్థితిపై ఎంపీ, ఎమ్మెల్యేకు వినతిపత్రం.

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్.తేది జూలై 10**

అల్లూరి జిల్లా,కొయ్యూరు మండలం భూదరాళ్ల పంచాయతీ పరిధిలోని గొర్లిమెట్ట, చిడిపల్లి గ్రామాల ప్రభుత్వ పాఠశాలల దుస్థితితో పాటు మండలంలో నెలకొన్న తాగునీటి సమస్యలను అరకు పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ గుమ్మా తనూజ రాణి, పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు దృష్టికి వైఎస్సార్సీపీ నాయకులు తీసుకెళ్లారు.ఈ సందర్భంగా కొయ్యూరు వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడు బిడిజన అప్పారావు (డౌనూరు ఎంపీటీసీ),భూదరాళ్ల సూపర్ ఎంపీటీసీ వంతల నారాయణతో పాటు పార్టీ





నాయకులు గాంధీ, ప్రకాష్, చిన్నారావు కలిసి ఎంపీ, ఎమ్మెల్యేలను కలిసి వినతిపత్రం అందజేశారు. గొర్లిమెట్ట, చిడిపల్లి పాఠశాల భవనాలు శిథిలావస్థకు చేరడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే మరమ్మతులు చేపట్టి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. అలాగే కొయ్యూరు మండలంలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# చిన్న వెంకన్న నిత్యాన్నదానానికి విరాళం.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 10 ద్వారకాతిరుమల ప్రతినిధి.**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత నిత్యాన్నదాన పథకానికి శుక్రవారం విజయవాడ వాస్తవ్యులు పెనుమాక దాశరధి దంపతులు రూ.1,00,001/- విరాళాన్ని ఆలయ కార్యాలయంలో జమ చేశారు. దేవస్థానం సూపర్నెంట్ జి. సుబ్రమణ్యం దాతలను అభినందించి, స్వామివారి ప్రసాదాలను, నిత్యాన్నదాన బ్రాండ్ పత్రాన్ని అందజేశారు.

# వై ఎన్ మెగాజాబ్ మేళా 210 మందికి ఉద్యోగాలు

**నరసాపురం జులై 10 జనసముద్రం ప్రతినిధి ధనంజయ్**

స్థానిక వై ఎన్ కళాశాల హెచ్.ఆర్.డి. సెంటర్ నందు ఏపీ ఎస్ ఎస్ డి సి మరియు ఎన్. సి.ఎస్. వారి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ నాగరాణి సూచనల మేరకు మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాను నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్. ప్రారంభించారు ఈ సందర్భంగా నాయకర్ మాట్లాడుతూ, యువత ప్రభుత్వం ఇచ్చిన సహకారాన్ని వినియోగించుకుని జీవితంలో స్థిరపడాలని ఆకాంక్షించారు. ఈ ఉద్యోగమేళాకు విశేష స్పందన లభించినదని, పశ్చిమగోదావరి మరియు తూర్పుగోదావరి జిల్లాల నుండి విశేషంగా అభ్యర్థులు హాజరైనారని, మొత్తం 511 మంది హాజరు కాగా 210 మంది ఎంపిక అయ్యారని కళాశాల కార్యదర్శి డాక్టర్





అందే రాం సతీష్, వైస్ ప్రెసిడెంట్ పోలిశెట్టి. రఘురామారావు, కోశాధికారి రెడ్డెప్పదవేజీ తెలిపారు. గవర్నింగ్ బాడీ సభ్యులు పాల్గొన్నారు. ఈ ఇంటర్వ్యూలకు ఐ.డి.ఎఫ్. సి. బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్ సంధ్య మెరైన్, డీమార్ట్, టాటా ఎలక్ట్రానిక్స్, టెక్ మహేంద్ర, రిలయన్స్, వంటి మొదలగు 21 కంపెనీలు ప్రతినిధులు హాజరై ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపికైన వారిని కళాశాల యాజమాన్యం మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ చింతపల్లి కనకారావు, పి.జి. డైరెక్టర్ డాక్టర్ ఎన్. చింతారావు, వివిధ విభాగాధిపతులు మరియు అధ్యాపకులు అభినందించారు. ఈ జాబ్ మేళా ను ఏ.పీ. ఎస్. ఎస్. డి. సి. మేనేజర్ లోకమాన్, ఎన్. సి.ఎస్. అధికారి. కిషోర్ రెడ్డి వారి బృంద పర్యవేక్షణలో జరిగినది.

# “రూ.1,400 కోట్ల” వ్యాఖ్యతో కాళేశ్వరం గుట్టురట్టు

కాళేశ్వరం ఎత్తిపోతాల పథకం వెనుక దాగి ఉన్న అసలు “ఇన్‌సైడ్ స్టోరీ”ని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కే. కవిత చేసిన “కాళేశ్వరం కాంట్రాక్టర్ల నుంచి బీఆర్ఎస్‌కు రూ.1,400 కోట్లు వచ్చాయి” అనే వ్యాఖ్య దేశం ముందుంచిందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

శుక్రవారం రోజు హుజుర్నగర్ ,కోదాడ నియోజకవర్గాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు.

అనంతరం ఆయన

హుజూర్‌నగర్‌లో మీడియాతో మాట్లాడిన మంత్రి, కవిత వ్యాఖ్యలతో కాళేశ్వరం ప్రాజెక్టులో ఇంజినీరింగ్ ప్రమాణాలు ఎందుకు కుప్పకూలాయో, మేడిగడ్డ ఎందుకు కూలిందో, అన్నారం--సుందిళ్ల బ్యారేజీలు ఎందుకు ప్రమాదకర స్థితికి చేరుకున్నాయో ప్రజలకు అర్థమవుతోందన్నారు.

“మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుమార్తె స్వయంగా రూ.1,400 కోట్ల వ్యవహారం గురించి మాట్లాడితే... ఆ డబ్బు ఎవరు తీసుకున్నారు? ఎందుకు తీసుకున్నారు? దానికి ప్రతిఫలంగా ఎవరికీ లాభం జరిగింది? అనే ప్రశ్నలకు బీఆర్ఎస్ నాయకత్వం సమాధానం చెప్పాలి. కాంట్రాక్టర్లతో రాజకీయ నాయకుల ఆర్థిక సంబంధాలే నిర్మాణ నాణ్యతను బలి చేశాయనే అనుమానాలు ఇప్పుడు మరింత బలపడుతున్నాయి” అని ఉత్తమ్ అన్నారు.

మంత్రి మాట్లాడుతూ, కాళేశ్వరం సంక్షోభం కేవలం మేడిగడ్డకే పరిమితం కాదని, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లోనూ పునాదులు, కట్‌ఆఫ్ వాల్‌లు, రాఫ్ట్, సీపేజ్, ఖాళీలు, నిర్మాణ లోపాలు బయటపడటం మొత్తం ప్రాజెక్టు నిర్మాణంపై తీవ్రమైన అనుమానాలు కలిగిస్తోందన్నారు.

ప్రాజెక్టు రూపకల్పన నుంచి నిర్మాణం వరకు తీసుకున్న ప్రతి కీలక నిర్ణయం బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే జరిగిందని, ఇప్పుడు అదే ప్రాజెక్టు వైఫల్యాలకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బాధ్యులను చేయడం రాజకీయ మోసమేనని ఆయన విమర్శించారు.

ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్ రావును నేరుగా లక్ష్యంగా చేసుకున్న ఉత్తమ్ కుమార్ రెడ్డి, “కాళేశ్వరం నిర్మాణం జరిగినప్పుడు నీటిపారుదల మంత్రిగా ఉన్న వ్యక్తే ఇప్పుడు మూడు నెలల్లో ప్రాజెక్టును బాగు చేస్తానని చెప్పడం రాజకీయ హాస్యాస్పదం. నిర్మాణం జరిగినప్పుడు బాధ్యత మీదే... ఇప్పుడు బాధ్యత నుంచి తప్పించుకోవడానికి కాంగ్రెస్‌పై నిందలు వేయడం ప్రజలు నమ్మరు” అని ఘాటుగా విమర్శించారు.

# 11 కేవి విద్యుత్ స్థంభం ను ఢీ కొన్న ప్రైవేట్ పాఠశాలల బస్సు

**•డ్రైవర్ తో పాటు 15 మంది విద్యార్థులకు తృటిలో తప్పిన ప్రమాదం**

**లక్కీరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జూలై 10**

మండలంలోని నల్లందానగర్లో ని ఎంపీపీ సుదర్శన్ రెడ్డి నివాసం సమీపంలో శుక్రవారం సాయంత్రం 11 కేవి విద్యుత్ స్థంభం ను ప్రైవేట్ పాఠశాలల బస్సు ఢీకొనడంతో పెను ప్రమాదం తప్పింది. అందులో ప్రయాణిస్తున్న డ్రైవర్తోపాటు 15 మంది విద్యార్థులు తృటిలో ప్రాణాపాయం నుంచి బయటపడడంతో స్థానికులు, పాఠశాల యాజమాన్యం ఊపిరి పిలుచుకుంది. రోడ్డుపై ఉన్న 11 కెవి విద్యుత్ స్తంభం ను ఓ ప్రయివేట్ పాఠశాల కు చెందిన బస్సు రివర్స్ తీసుకునే సందర్భంలో డ్రైవర్ నిర్లక్ష్యంతో 11 కెవి విద్యుత్ స్తంభం ఢీకొనడంతో స్తంభం పూర్తిగా విరిగిపోయి వంగిపోయింది. ఆ సమయంలో విద్యుత్ సరఫరా ఉండడం తో ఒక్కసారిగా కరెంటు సరఫరాలో అంతరాయం ఏర్పడడంతో ప్రమాదం తప్పింది.



విద్యుత్ స్తంభాలకు పైన ఉన్న 11 కెవి వైర్లు కాస్త గట్టిగా ఉండడంతో స్తంభం విరిగినా బస్సుపై పడకుండా వైర్ల మీద నిలవడంతో పెను ప్రమాదం నుంచి విద్యార్థులు, డ్రైవర్, బస్సు బయట పడింది. సమాచారం తెలుసుకున్న విద్యుత్ శాఖ సంబంధించిన ఏఈ హరినాథ్ సంఘటన స్థలం కు చేరుకుని విరిగిన విద్యుత్ స్తంభాన్ని పునరుద్ధరించే పనిలో నిమగ్నమయ్యారు. ఏది ఏమైనా కాలం చెల్లిన ప్రైవేటు స్కూల్ బస్సులు లో విద్యార్థుల ప్రాణాలు భద్రత సురక్షితమేనా అని పలువురు విద్యార్థులు తల్లిదండ్రులు,, స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

## ఎన్టీఆర్ బీసీ కాలనీ లో సైడ్ కాల్వ సమస్యను పరిష్కరించిన బాలకృష్ణ



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, కారంపూడి, జూలై 10;**
కారంపూడి పట్టణంలోని ఎన్టీఆర్ బీసీ కాలనీలో గత కొద్దిరోజులుగా మురికి కాలువ నీళ్లు బ్లాక్ అయి కాలనీ వాసులు ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకున్న టీడీపీ నాయకులు, పట్టణ టీడీపీ మాజీ అధ్యక్షులు కటికల బాలకృష్ణ గ్రామ పంచాయతీ సిబ్బంది వారిచే దగ్గరుండి కాల్వను శుభ్రం చేయించటం జరిగింది. దీంతో కాలనీ వాసులు బాలకృష్ణ చేసిన పనికి హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో బాలకృష్ణ తో పాటు పలువురు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ జర్నలిస్టులకు ఉచిత బస్సు పాసులు ఇవ్వాలి: టిడబ్ల్యూజేఎఫ్ డిమాండ్



**ఎల్కతుర్తి జూలై 10,(జనసముద్రం)**
తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు పూర్తిగా ఉచిత బస్సు పాసులు మంజూరు చేయాలని కోరుతూ శుక్రవారం వరంగల్ రీజినల్ మేనేజర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు.గతంలో అమలులో ఉన్న విధంగా జర్నలిస్టులకు ఎలాంటి 1/3 చార్జీలు లేకుండా పూర్తిగా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాలని ఫెడరేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.రాష్ట్రవ్యాప్తంగా విధులు నిర్వహించే జర్నలిస్టులకు ప్రయాణ సౌకర్యం ఎంతో అవసరమని, అందుకే ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు జక్కుల విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి బొట్ల స్వామిదాస్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు బొడిగె మల్లేశం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆడుప నర్సింగరావు, డాక్టర్ పాలడుగుల సురేందర్, ఉపాధ్యక్షుడు వెల్ది రాజేందర్, సహాయ కార్యదర్శి రాంపల్లి శ్రీనివాస్, కమిటీ సభ్యులు పందేల శ్రీనివాస్, ఆకుల అశోక్, నాదెం యుగంధర్, ఉప్పు వెంకటేశ్వర్లు, గణిపాకా అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## సర్" (ఓటరు నమోదు) ప్రక్రియను మరికొన్ని రోజులు పొడిగించాలి : నవులూరి శివారెడ్డి

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, జూలై 10;**
రాష్ట్రంలో జరుగుతున్న "సర్" (ఓటరు నమోదు ప్రక్రియ) 45శాతం కూడా పూర్తి కాలేదని గణాంకాలు చెబుతున్నాయి. ఎన్నికల కమీషనర్, కలెక్టర్ లు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరుగా చేర్పించడానికి ప్రస్తుత సమయం సరిపోదని, ఈ ఈ ఓటరు జాబితా ప్రక్రియకు సంబంధించిన సమయాన్ని మరికొన్ని రోజులు పొడిగించాలని అమరావతి పార్టీ మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రక్రియ నిర్వహించే అధికారులకు, ప్రజలకు సరైన అవగాహన లేకపోవడం వల్ల పలు ఇబ్బందులు గురవుతున్నారని దీనివల్ల ప్రక్రియ గడువును పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. మాచర్ల నియోజకవర్గం, సత్తెనపల్లి నియోజకవర్గాల్లో కూడా ఈ ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని శివారెడ్డి కోరారు.



నవులూరి శివారెడ్డి,
అమరావతి పార్టీ మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి.

## భీమవరం పట్టణంలో ఎస్ఆర్ షాపింగ్ మాల్ ప్రారంభం

### హాజరైన సినీనటి కృతిశెట్టి, కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ, ఎమ్మెల్యే అంజిబాబు





**భీమవరం జులై 10 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**
భీమవరం బొంబే స్వీట్స్ ఎదురుగా ఎస్ఆర్ షాపింగ్ మాల్ ను కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, మండలి చైర్మన్ కోయ్యే మోషేన్ రాజు, ఎంపీ పాక సత్యనారాయణ లు శుక్రవారం ప్రారంభించారు. సినీనటి కృతిశెట్టి (ఉప్పెన ఫేం) జ్యోతి ప్రజ్వలన చేసి అభిమానులతో ముచ్చటించారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ భీమవరం పట్టణానికి కార్పొరేట్ స్థాయి వ్యాపార సంస్థలు తరలివస్తున్నాయని, వ్యాపార రంగాలు అభివృద్ధి చెందాలన్నారు. ఎస్ఆర్ షాపింగ్ మాల్ ఎండి ఎస్ గోపినాథ్ రెడ్డి, డైరెక్టర్ ప్రసాద్ రెడ్డి, సివోవో ఉదయ్ కుమార్, ఏరియా మేనేజర్ శివారెడ్డి, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

## మదనపల్లి కేంద్రంగా సాగిన క్యూర్ లింక్ స్కాం

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, జులై 10:-**
అన్నమయ్య జిల్లా మదనపల్లి కేంద్రంగా 9కోట్ల క్యూర్ లింక్ స్కాం గుట్టుచప్పుడు కాకుండా సాగింది. ఈక్యూర్ లింకుస్కాంలో అందరూ ప్రభుత్వ ఉపాధ్యాయులే ఉండడంవిశేషం. క్యూర్ లింక్ సూత్రధారున్ని మదనపల్లె టౌన్ నిమ్మనపల్లె రోడ్డులో రాత్రి చితకబాదడంతో స్కాం వెలుగులోకివచ్చి తీవ్రచర్చనీయాంశంగా మారింది. 9కోట్లకుపైగా నష్టపోయామని బాధితులు1టౌన్ సిఐ రాజారెడ్డికి చెప్పడంతో సెటిల్ చేసుకుంటానని నిర్వాహకుడు చెప్పారని తెలిసింది.



## పలు వార్డ్ లలో జరిగిన "సర్" (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ఓటర్ వెరిఫికేషన్ ప్రోగ్రాం



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, జూలై 10;**
మాచర్ల పట్టణంలోని పలు వార్డులలో "సర్" ప్రోగ్రాం జరిగింది. ఈ ప్రోగ్రాం లో బిఎల్వో, బిఎల్ఏ లతో పాటు మాచర్ల మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు, క్లస్టర్-3 మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావుమాచర్ల పట్టణ ప్రధాన కార్యదర్శి బండ్ల శ్రీను, 73వ బూత్ ఇన్‌చార్జ్ పిన్నంశెట్టి కృష్ణ, 75వ బూత్ ఇంచార్జ్ బండ్ల బ్రహ్మం, 77వ బూత్ ఇంఛార్జ్, జక్కుల సురేష్, 78వ బూత్ ఇన్‌చార్జ్, నలమల్ల వెంకటేశ్వర్లు, 72వ బూత్ ఇన్‌చార్జ్ నార్ల రాముడు, 76వ బూత్ ఇన్‌చార్జ్ కడియం కిషోర్ తదితరులు కలిసి పాల్గొన్నారు.

## మదనపల్లెలో అమానుష ఘటన

**- ఆస్తి కోసం వృద్ధుడికి విషం పెట్టి హత్య చేశారని ఆరోపణ**
**- రూ.50 లక్షల ఇంటిని రాయించుకున్న ప్రభుత్వ ఉద్యోగిపై అనుమానం**
**- పోలీసులకు ఫిర్యాదు చేసిన మృతుని కుమార్తె**



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, జులై 19:-**
ఆస్తి కోసం కన్నేసిన ఓ ప్రభుత్వ ఉద్యోగి వృద్ధుడిని పథకం ప్రకారం విష ప్రయోగంతో హతమార్చాడనే ఆరోపణలు శుక్రవారం పట్టణంలో కలకలం రేపాయి. మృతుడి కుమార్తె శంకరమ్మ ఆరోపణల మేరకు.. పట్టణంలోని పోస్టల్ అండ్ టెలికం కాలనీలో నివాసం ఉంటున్న పూల వెంకటప్ప (68), లక్ష్మమ్మ దంపతులు నివసిస్తూ కుమారుడు ఆనంద్, కుమార్తె శంకరమ్మను పోషించు కునేవారు. ఇటీవల వెంకట రమణ భార్య లక్ష్మమ్మ, కుమారుడు ఆనంద్ ఒకరి తరవాత ఒకరు మృతి చెందడంతో వెంకటరమణ ఒంటరి అయ్యాడు. కుమార్తె శంకరమ్మ కూడా కురువంకలోనే కాపురం ఉంటోంది. అయితే ఆమె తండ్రి బాగోగులు చూడలేదని తెలిసింది. దీంతో ఆ వృద్ధుడు పక్కింటికి చెందిన ప్రభుత్వ ఉద్యోగి రవి నాయక్ అన్నం నీళు పెట్టిస్తూ సపర్యలు చేస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే సుమారు రూ.50 లక్షల విలువ చేసే వృద్ధుడు వెంకటరమణ ఇంటిని గుట్టు చప్పుడు కాకుండా రావినాయక్ రాయించు కున్నట్లు మృతుడి కూతురు శంకరమ్మ ఆరోపణ చేస్తోంది. తమ తండ్రిని పథకం ప్రకారం స్లో పాయిజన్ ఇచ్చి హతమార్చారని ఆరోపించింది.
తాలూకా సీఐ కళా వెంకట రమణకు ఫిర్యాదు చేసి రవి నాయక్‌నే తన తండ్రిని చంపేశాడని ఆరోపించింది.
దీనిపై స్పందించినసీఐ ఇరువర్గాలను విచారించారు. వెంకటరమణ మృతిపై కేసు నమోదు చేయనున్నట్లు తెలిపారు.

**రవి నాయక్ వివరణ:**
ఈ ఆరోపణలపై రవి నాయక్ మాట్లాడుతూ.. తాను వెంకటప్పను చంపలేదని, ఆయనకు అన్నం పెట్టి సపర్యలు చేసి సేవ చేసినందుకే ఇష్ట పూర్వకంగా వెంకటరమనే తన ఇంటిని తన పేరున రాసిచ్చారని తెలిపారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాత అసలు విషయం బయట పడనుంది. ఘటనతో కాలనీలో తీవ్ర కలకలం నెలకొంది.

## సత్తెనపల్లి రూరల్ సర్కిల్ కార్యాలయంలో నేర సమీక్షా సమావేశం: ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి పురస్కారాలు

**(రాజుపాలెం: )(జన సముద్రం (నాయక్ )**
సత్తెనపల్లి రూరల్ సర్కిల్ కార్యాలయంలో గురువారం సర్కిల్ ఇన్స్పెక్టర్ ( సి ఐ ) పి. కిరణ్ నేతృత్వంలో పోలీస్ స్టేషన్ల నేర సమీక్షా సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో సర్కిల్ పరిధిలోని పలు పోలీస్ స్టేషన్ల సబ్ ఇన్స్పెక్టర్లు ( ఎస్సై ), సిబ్బంది పాల్గొన్నారు.
ముఖ్యమైన అంశాలపై సమీక్ష సమావేశంలో భాగంగా సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న వివిధ కేసుల దర్యాప్తు పురోగతిపై సీఐ కిరణ్ సుదీర్ఘంగా సమీక్షించారు. ముఖ్యంగా పెండింగ్ దర్యాప్తు కేసులను త్వరితగతిన పూర్తి చేయడం.కోర్టు వారెంట్లు ( ఎన్బీడబ్ల్యూ ) అమలు పరచడం, నిందితులను పట్టుకోవడం. తమ పరిధిలో





జరుగుతున్న రహదారి ప్రమాదాల ( రోడ్డు యాక్సిడెంట్ ) నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు.
ఈ సమావేశంలో రాజుపాలెం ఎస్ఐ సిహెచ్. మణి కృష్ణ, నకరికల్లు ఎస్ఐ కె. సతీష్, ముప్పాళ్ళ ఎస్ఐ పి. అనిల్ కుమార్ లు పాల్గొని తమ పరిధిలోని కేసుల వివరాలను నివేదించారు ఇటీవలి కాలంలో కేసుల దర్యాప్తులో అత్యంత ప్రతిభ కనబరిచి, చురుగ్గా వ్యవహరించిన ఇద్దరు పోలీస్ సిబ్బందిని ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.
రాజుపాలెం పోలీస్ స్టేషన్ కు చెందిన పిసి రాంబాబునెకరికల్లు పోలీస్ స్టేషన్ కు చెందిన హెచ్సి శ్రీనివాసరావువీరి నిరంతర కృషి, ఉత్తమ పనితీరును గుర్తిస్తూ సీఐ పి. కిరణ్ చేతుల మీదుగా వారికి ప్రశంసాపూర్వకంగా గిఫ్టులను అందజేసి సత్కరించారు. సిబ్బంది అందరూ ఇదే విధమైన ప్రతిభను కనబరుస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని సీఐ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు

## మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి -ఫుడ్ కమిషన్ మెంబర్ గంజి మాల దేవి





**ఒంటిమిట్ట, జన సముద్రం న్యూస్, జూలై 10:**
మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాన్ని అందించాలని, నాణ్యతతో కూడినదిగా ఉండాలని ఫుడ్ కమిషన్ మెంబర్ గంజిమాల దేవి అన్నారు. వారు ఒంటిమిట్ట మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొత్త మాధవరం, ప్రాథమిక పాఠశాల ఒంటిమిట్ట ఉర్దూను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. పాఠశాలలకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి ప్రభుత్వం అందించిన స్టాకును పరిశీలించారు. వంటగది పరిసరాలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని వారికి సూచించారు. ప్రతిరోజు విద్యార్థులకు అందించే ఆహార పదార్థాల పరిమాణము ఖచ్చితంగా విద్యార్థులకు అందేలా చూడాలని వారు ప్రధానోపాధ్యాయులకు సూచించారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకం గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న మెను సరిగా ఉందా అని వారిని అడిగారు. ఆహార పదార్థాల రుచిని పరిశీలించారు. అనంతరం రెండవ అయోధ్యగా పేరుగాంచిన ఒంటిమిట్ట కోదండ రామాలయమును దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు వీణా రాఘవాచార్యులు ఆలయ మర్యాదలతో వారికి స్వాగతం పలికారు. ఏకశిలపై వెలసిన సీతారామ లక్ష్మణ మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ఆలయ విశిష్టతను వారికి వివరించారు. ఆలయం పై గల అద్భుతమైన శిల్ప సంపదను వారు పరిశీలించారు. ప్రధాన అర్చకులు ఆలయ విశిష్టతను వివరించిన తీరు అద్భుతంగా ఉందని వారు కొనియాడారు. ఎంతో మహిమ గలిగిన ఒంటిమిట్ట కోదండ రామాలయంలో దర్శించుకోవడం తమ అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. వీరి వెంట ఒంటిమిట్ట మండల విద్యాశాఖ అధికారి డాక్టర్ వల్లూరు బ్రహ్మయ్య, ఒంటిమిట్ట ఆర్ఐ భాస్కర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ రాజు తప్పులను ఎత్తి చూపితే, వైసిపి కోవర్టులా .??.

### 24 ఎన్నికల్లో నిమిషం ప్రచారం చేయని నువ్వు కోవర్టువు కాదా.?? రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా..

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జూలై 10:**
రాజంపేట అసెంబ్లీ నియోజక వర్గానికి మంజూరైన కోట్లాది రూపాయల అభివృద్ధి పనులను
రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇన్చార్జ్ . జగన్ రాజు ఆరు శాతం పర్సంటేజ్ తీసుకొని అమ్మి వేయడం దుర్మార్గమని రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య తీవ్రంగా విమర్శించారు. పార్టీ ఈ విషయమై ఆరు మండలాల్లో విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కార్యకర్తల నోరు కొట్టి ఆరు శాతం పర్సంటేజి కి ఆమ్ముకోవడం పార్టీ వ్యతిరేక చర్యలేని దుయ్యబట్టారు. నియోజవర్గ పరిధిలోని సిద్ధవటం మండలం మాధవరం గ్రామంలో పార్టీ ఎన్నారై విభాగం సీనియర్ నాయకుడు చలపా టి చంద్ర శుక్రవారం ఏర్పాటుచేసిన విందు సమావేశంలో నియోజవర్గ పరిధిలోని ఐదు మండలాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కొమరా వెంకట నరసయ్య మాట్లాడుతూ, . ఇన్చార్జి చేస్తున్న తప్పులను ఎత్తిచూపి ,పార్టీకి ఫిర్యాదు చేసిన వారిని, వైసిపి . కోవర్టులు అంటూ జగన్ రాజు వర్గీయులైన ఫిరాయింపు దారులు, వందిమాగదులు, పత్రికల కెక్కి పార్టీలో విభేదాలకు కారణమవుతున్నారని విమర్శించారు. 24 ఎన్నికల ముందు 45 రోజుల ప్రచార సమయం ఉన్న కూడా అప్పుడు రాజంపేట పార్లమెంటు అధ్యక్షుడిగా ఉన్న జగన్మోహన్ రాజు పార్టీ అభ్యర్థి బాలసుబ్రమణ్యం విజయం కోసం ఒక్క నిమిషం కూడా పనిచేయని విషయం పార్టీకి తెలుసు, ప్రజలందరికీ తెలుసు అని, ఇది . కోవర్టు రాజకీయమా కాదా అంటూ ఆయన ప్రశ్నించారు.ఇసుక కుంభకోణంపై ఫిర్యాదు చేస్తే ఆరు నెలల క్రితం ఒంటిమిట్ట జడ్పిటిసి ఎన్నికల్లో టిడిపిలోకి వచ్చిన వైయస్సార్ పార్టీ వారు,. జగన్ రాజు మద్దతుతో ఒరిజినల్ టిడిపి వారిని సస్పెండ్ చేయండి



అంటూ . విలేకరుల సమావేశాలు పెట్టి విమర్శించడం చాలా ఘోరమైన విషయం అన్నారు. పదవులు, పనులు,. పార్టీలో ప్రాధాన్యత విషయంలో, కొత్తగా వచ్చి చేరిన వైసిపి వారికి జగన్ రాజు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి ,పార్టీని నమ్ముకున్న సీనియర్లకు కేడర్కు పంగనామాలు పెడుతున్నారని అన్నారు. వైసీపీలో మిథున్ రెడ్డి అనుచరుడుగా ఉన్న ఓ నాయకుడు బిజెపిలో చేరి డిఐజి తాను చెప్పినట్లు వింటారంటూ పోలీసు యంత్రాంగాన్ని మొత్తం తన గుప్పెట్లో పెట్టుకున్నారని ఇది చాలా శోచనీయమన్నారు. అలాగే రాయచోటి నియోజవర్గానికి చెందిన గాలివీటి శ్రీనివాస్ రాజు అనే వ్యక్తి జగన్ రాజు బంధువునని చెప్పుకుంటూ ఒంటిమిట్ట సిద్దోటం మండలాల్లో జగన్ రాజు తరపున కర్ర పెత్తనం చేస్తున్నాడని ఇది బహిరంగ విషయం అని పార్టీ వెంటనే పై ఇద్దరు నాయకుల విషయంలో చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. మొన్నటికి మొన్న రాజంపేట పట్టణంలో 50 కోట్ల రూపాయలు ఐపీ పెట్టిన వ్యక్తి జగన్ రాజు తన సమీప బంధువునని బాధితులను బెదిరిస్తూ ఉన్నాడని,. ఐపీ పెట్టిన అతని వద్ద ఉన్న బంగారాన్ని ఓ నాయకుడు తన వద్ద పెట్టుకొని, నగదును మరో నాయకుడు తమ వద్ద పెట్టుకుని బాధితులకు శతగోపురం పెట్టారని ఆరోపించారు. ప్రసార మాధ్యమాల్లో . కోడి కూసినట్లు ఈ వ్యవహారంలో ఉన్న అసలు మూల విరాట్ పై పార్టీకి అనేక ఫిర్యాదులు వెళ్లాయని. అన్నారు. తాము ఏమి చేసినా చెల్లుతుందని అహంకారంతో తనను తాను ఒక రాజుగా ఊహించుకుంటూ , దోపిడీదారులకు మద్దతిస్తే ,అక్రమాలు చేస్తే, సహించే ప్రసక్తే లేదని పార్టీకి కచ్చితంగా తెలియజేస్తామని పార్టీ విధేయులుగా ఇది తమ బాధ్యతని వెంకట నరసయ్య అన్నారు. ఇసుకలో జరుగుతున్న దోపిడీపై ఇప్పటికే పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేసా మని, వేచి చూచే ధోరణితో వ్యవహరిస్తున్నామని కచ్చితంగా ఇసుక దోపిడీపై,. ఇసుక మాఫియా . వ్యవహారంపై ఎన్జీటీకి కచ్చితంగా ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో . కొండ శ్రీనివాసులు,. సానిపాయ సర్పంచ్ నీతి ఆంజనేయులు,. మామిళ్ళ ఈశ్వరయ్య చలపాటి చంద్ర ,. లేపాక మాజీ సర్పంచ్ లక్ష్మీ నరసయ్య పామూరు సుబ్రహ్మణ్యం డాక్టర్ శివకుమార్ రామకృష్ణ . కొత్తపల్లి మురళి మోహన్ పల్లూరు దత్తాత్రేయ. గంగ పేరూరు కృష్ణారెడ్డి శ్రీనివాసులు రెడ్డి యువ నాయకుడు వినోద్ రెడ్డి మైనార్టీ నాయకుడు సయ్యద్ చాంద్ భాషా నూకల రమేష్ బాబు వినోద్,. మరియు వీరబల్లి నందలూరు రాజంపేట ఒంటిమిట్ట సిద్ధవటం మండలాలు చెందిన పలువురు నాయకులు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు నవులూరి



జూలకంటి బ్రహ్మానందరెడ్డి,
మాచర్ల నియోజకవర్గం శాసనసభ్యులు.



నవులూరి శివారెడ్డి,
అమరావతి పార్టీ మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి.

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, జూలై 10:**
పల్నాడు రైతుల జీవనాడి అయిన బుగ్గవాగు డ్యాం గేట్ల మరమ్మతులకు కూటమి ప్రభుత్వం హయాంలో నిధులు కేటాయించటం హర్షించదగ్గ విషయం అని అమరావతి పార్టీ మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి అన్నారు. ఈ నిధులు కేటాయించేందుకు కృషి చేసిన మాచర్ల నియోజకవర్గం శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి పల్నాడు రైతులు పక్షాన శివారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

# క్రీడా సామాగ్రి పంపిణీ








**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా,మాచర్ల, జూలై 10:**
మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆదేశాల మేరకు, మాచర్ల పట్టణం లోని కేంద్రీయ విద్యాలయంలో విద్యార్థుల క్రీడా నైపుణ్యాలను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో క్రీడా సామగ్రి (స్పోర్ట్స్ కిట్లు) పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది.
ఈ సందర్భంగా విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు కజ్జం సైదయ్య , కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్, నాగి రెడ్డి,టీడీపీ అధికార ప్రతినిధి చల్లా రాజారత్నం,బత్తుల చెన్నకేశవులు, ఉప్పుతోళ్ళ మల్లికార్జున, హనుమంతు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నేడు లక్కిరెడ్డి పల్లెలో విద్యుత్ కు అంతరాయం
## ట్రాన్సకో ఎ ఈ హరినాద్

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జూలై 10**
శనివారము 11/07/26 తేదీన అనగా నేడు 33KV లక్కిరెడ్డిపల్లె ఫీడర్ ను మరమ్మత్తులు చేయుచున్నారు అందువలన ఉదయము 8:30 నుండి 02:30 వరకు లక్కీరెడ్డిపల్లి మండలం నందు కరెంటు ఉండదు. అని ఒక ప్రకటనలో విద్యుత్ ట్రాన్స్కో ఎఈ హరినాద్ తెలిపారు కావున లక్కీరెడ్డిపల్లి మండలం లోని రైతులు , విద్యుత్తు వినియోగదారులు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు

# బాలారం గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు ఎం.వి.వి.ప్రసాద్ కృషి



**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది జూలై 10అల్లూరి జిల్లా**
కొయ్యూరు మండలం బాలారం పంచాయతీ పరిధిలోని బాలారం గ్రామంలో పలువురు ప్రజలు మూత్రపిండాల సంబంధిత సమస్యలతో బాధపడుతున్న పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, గ్రామ ప్రజలకు సురక్షితమైన త్రాగునీరు అందించాలనే, ఉద్దేశ్యంతో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని రాంకీ ఫౌండేషన్ డైరెక్టర్ శ్రీ శ్రీకాంత్, నకు టిడిపి రాష్ట్ర కార్యదర్శి, జిసిసి మాజీ చైర్మన్ శ్రీ ఎం.వి.వి. ప్రసాద్ కోరారు.
ప్రజల ఆరోగ్య సమస్యలను వివరించి, ఈ ప్రాంతానికి మినరల్ వాటర్ ప్లాంట్ అవసరాన్ని తెలియజేయగా శ్రీకాంత్ సానుకూలంగా స్పందించి, త్వరలోనే ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.
ఈ మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు ద్వారా బాలారం గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల్లోని సుమారు 6 పంచాయతీల ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యం అందుబాటులోకి రానుంది.
ఈ కార్యక్రమంలో అప్పన్న, ఆనంద్, సూరిశెట్టి రమణ, ఇందన సత్యనారాయణ, మొండెం రాము ముప్పల గిరి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ మ్యాపింగ్‌కు భోగేపల్లి పాత ఓటర్ల రికార్డులు గల్లంతు

**- 2002కు ముందు ఓటర్ల వివరాలు కనిపించడం లేదంటూ గ్రామస్థుల ఆందోళన**
**- మ్యాపింగ్ జరగకపోతే భవిష్యత్తులో ఇబ్బందులు వస్తాయనే భయం**

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జూలై 10:**
ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో కడప జిల్లా ఒంటిమిట్ట మండలం నరవకాటిపల్లె పంచాయతీ పరిధిలోని భోగేపల్లి గ్రామంలో పాత ఓటర్ల రికార్డుల అంశం చర్చనీయాంశమైంది. గ్రామస్థుల కథనం ప్రకారం, ఎస్ఐఆర్ ప్రక్రియలో అవసరమయ్యే 2002కు ముందు ఉన్న ఓటర్ల రికార్డులు అందుబాటులో కనిపించడం లేదని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రస్తుతం ఉన్న ఓటర్ల వివరాలను పాత ఓటర్ల నమోదుతో అనుసంధానం (మ్యాపింగ్) చేసే ప్రక్రియ కొనసాగుతోంది. అయితే భోగేపల్లికి సంబంధించిన 2002కు ముందు నమోదైన వివరాలు అందుబాటులో లేకపోతే, భవిష్యత్తులో మ్యాపింగ్ సమయంలో ఇబ్బందులు తలెత్తవచ్చని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
గ్రామ పెద్దల కథనం ప్రకారం, గతంలో భోగేపల్లి జోకులపల్లి పరిధిలో ఉండి, పెద్దపల్లి పంచాయతీ ద్వారా భాకరాపేట కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకునేవారు. అనంతరం నియోజకవర్గాలు, గ్రామ పంచాయతీల పునర్వ్యవస్థీకరణ తర్వాత ప్రస్తుతం నరవకాటిపల్లె పంచాయతీ పరిధిలోకి వచ్చింది. ఈ పరిపాలనా మార్పుల నేపథ్యంలోనే పాత రికార్డుల జాడపై సందేహాలు వ్యక్తమవుతున్నాయని గ్రామస్థులు చెబుతున్నారు.



**సంటయ్య మాట్లాడుతూ, "ఒక్కరిద్దరి విషయం కాదు. మా గ్రామానికి చెందిన చాలా మంది పాత రికార్డులు కనిపించడం లేదని చెబుతున్నారు. ఇది ఎలా జరిగింది? అధికారులు పూర్తిగా పరిశీలించి ప్రజలకు స్పష్టత ఇవ్వాలి" అన్నారు.**



**పులి లక్ష్మీదేవి మాట్లాడుతూ, "ఓటు అంటే మా గౌరవం, మా హక్కు. ఓటు లేకపోతే బతికున్నా చనిపోయినట్టే. మా ఓటు హక్కుకు ఎలాంటి ఇబ్బంది రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి" అని కోరారు.**

ఈ విషయంపై ఒంటిమిట్ట తహసీల్దార్ దామోదర్ రెడ్డిను వివరణ కోరగా, "ఎస్ఐఆర్ ప్రక్రియలో అర్హత ఉన్న ఏ ఒక్క ఓటరిని తొలగించే ప్రశ్నే లేదు. ప్రస్తుతం గ్రామంలోని ఓటర్ల పేర్లు జాబితాలో ఉన్నాయి. పాత రికార్డుల మ్యాపింగ్‌కు అవసరమైన పత్రాలు పరిశీలించి, నిబంధనల ప్రకారం ఓటు హక్కు కొనసాగేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటాం. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు" అని తెలిపారు. అయితే గ్రామస్థులు మాత్రం పాత ఓటర్ల రికార్డులపై స్పష్టత ఇవ్వాలని, మ్యాపింగ్ ప్రక్రియలో ఎలాంటి అయోమయం లేకుండా ఎన్నికల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరుతున్నారు.

# అనాధ మృతదేహానికి దహన సంస్కారాలు

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, జూలై 10:**
కన్నెకంటి వెంకటేశ్వర్లు (ఆచారి) మంచికల్లు వాస్తవ్యులు 75 సంవత్సరములు వయస్సు గల వృద్ధునికి అంతిమ సంస్కారాలు నిర్వహించినట్లు స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి తెలిపారు. కన్నెగంటి వెంకటేశ్వర్లు ఆచారి గత కొంతకాలంగా మాచర్ల పట్టణంలో నివసిస్తూ జీవనం కొనసాగిస్తూ ఉన్నాడు. అతనికి ఒక కుమారుడు, కుమార్తె కూడా ఉన్నారు. వారు వేరే చోట్ల వివిధ వృత్తులలో ఉన్నారు. అయితే ఆచారి గారు కొంతకాలంగా భార్య నారాయణమ్మతో కలిసి ఆరోగ్యం బాగాలేక జీవనం కొనసాగిస్తున్నారు. రెండు నెలల నుంచి అనారోగ్య కారణాల చేత యాచక వృత్తిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. గత పది రోజుల నుంచి భార్య కూడా యాచక వృత్తి చేసుకుంటూ కనిపించకుండా పోయినది. వెంకటేశ్వర్లు ఆచారి ఒక్కడే అనారోగ్య కారణంతో మాచర్ల పట్టణంలోని జండా చెట్టు దగ్గర తూర్పు బావి దగ్గర యాచక వృత్తి చేస్తూ జీవిస్తున్నాడు. అయితే అతనికి పూర్తి అనారోగ్యంతో ఆహారం



తీసుకోలేని స్థితిలో ఉన్నాడు . ఈ విషయం గమనించిన మెట్టు గోవిందరెడ్డి రెండు రోజుల నుంచి అతనికి మజ్జిగ ,ద్రవ పదార్థాలు మాత్రమే అతనికి ఇస్తూ దుప్పట్లు ఏర్పాటు చేసి చూసుకుంటూ ఉన్నారు .అయితే అనుకోకుండా 08.0 7. 2026 బుధవారం రాత్రి వెంకటేశ్వర్లు ఆచారి జండా చెట్టు దగ్గరే చనిపోయి ఉండటాన్ని గమనించిన స్థానికులు పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్ఐ వెంకట్రావు కి మరియు స్వర్ణలత మేడం కి తెలియజేయగా వారు ఆ బాడీని గవర్నమెంట్ హాస్పిటల్ కి తరలించారు. పోలీసు వారు కూతురికి ,కొడుకుకి, బంధువులకి అందరికీ తెలియజేసిన అంతిమ సంస్కారాలు చేయడానికి ఎవరు ముందుకు రాకపోవడంతో స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి కి తెలియజేసి దహన సంస్కారాలు చేయవలసిందిగా కోరారు .మెట్టు గోవిందరెడ్డి వెంటనే స్పందించి తమ సభ్యులు కండ్లకుంట అంగనవాడి టీచర్ చెన్నుపల్లి రుక్మిణి, పైపులు కంపెనీ బాబు, ప్రభుత్వ ఉపాధ్యాయులు గంగ్రకోట శివసుందర వరప్రసాద్, హిందూ శ్మశాన వాటిక నిర్వాహకులు కూనీ శెట్టివెంకటేశ్వర్లు , పి హరిబాబు , ఎం.పాపి రెడ్డి , ఏ.చంద్రయ్య , సాల్మన్ ఖాన్ , మహిమ సిల్క్ షోరూం వెంకటేశ్వర్లు అనాధ శవానికి దహన సంస్కారాలు నిర్వహించారు. కన్న కూతురు కొడుకు ఉండి కూడా దహన సంస్కారాలు చేయడానికి ముందుకు ముందుకు రాకపోయినా స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి గారి ఆధ్వర్యంలో దహన సంస్కారాలు చేయడం చాలా అభినందించదగ్గ విషయమని మాచర్ల పట్టణంలో పలువురు చర్చించుకుంటున్నారు.

# ఘనంగా మండల టిడిపి అధ్యక్షుడు యనమల మదన్మోహన్ జన్మదిన వేడుకలు
## రోగులకు బెడ్లు పండ్లు పంపిణీ




**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జూలై 10**
మండల టిడిపి అధ్యక్షుడు యనమల మదనమోహన్ జన్మదిన వేడుకలు లో ఘనంగా నిర్వహించారు సందర్భంగా ముందుగా 50 కిలోల కేకులు కట్ చేసి టిడిపి కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు



అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బెడ్లు, పండ్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ప్రతి కార్యకర్త మదనమోహన్ వెదువుగలదని ఆయన పట్టుదలను రాముడికి హనుమంతుడి లాగా ఉంటూ మండలాన్ని ఎంతో అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారని అంతే కాకుండా ఎన్నో ఏళ్లుగా కంకర రోడ్లతో దర్శనమిస్తున్న మూడు కోట్ల రూపాయలతో తారు రోడ్డు నిర్మాణాలు ఏర్పాటు చేసి ఒక చిన్న వయసులోనే ప్రజలు మనలను పొందిన మదన్మోహన్ ఇంకా నిండు నూరేళ్లు ఉండి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని మండల టిడిపి కార్యకర్తలు ప్రజలు కొనియాడారు
ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు కాంట్రాక్టు రాజు లక్కీరెడ్డిపల్లి ఓబులేసు టిడిపి చింతకుంటపల్లి బాబు, భాస్కర్ రెడ్డి, కుర్ర సునీల్, కావలి కిరణ్ కుమార్, డీలర్ అన్వర్, మల్లీ, వైస్ రమణ, హేమంత్ నాయుడు, సుబ్బరాజు, టీడీపీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు


# మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఆయుర్వేద ఆరోగ్య శిబిరం డాక్టర్ ఆర్ శ్రీనివాస్ డాక్టర్ కాంచన

**రాజుపాలెం మండలం జన సముద్రం నాయక్**
పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో పైఅధికారులు గోపాలకృష్ణ డైరెక్టర్ ఆయుష్ శాఖ గారి డాక్టర్ ఎం శేఖర్ రాజు ప్రాంతీయ ఉపాసంచాలకులు ఆదేశానుసారం డాక్టర్ ఆర్ శ్రీనివాస్ డాక్టర్ కాంచన ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారుల ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధుల పైన ఆరోగ్యం పైన అవగాహన సదస్సు మరియు వైద్య శిబిరం డాక్టర్ ఆర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆరోగ్యం పైన అందరూ అవగాహన కలిగి ఉండాలని వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత వాటి ప్రాముఖ్యత గురించి తెలియపరచి కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండలంలోని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల కోట నెమలిపురి మరియు గణపవరం నందు ఆయుర్వేద ఉచిత వైద్య సేవలను అందిస్తున్నారని ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు వైద్య సేవలను మండలంలోని గ్రామ ప్రజలందరూ వినియోగించుకోవాలని డాక్టర్ శ్రీనివాస్ మరియు డాక్టర్ కాంచన కోరుచున్నారు సీజన్ మారుతుంది కాబట్టి సీజన్ వ్యాధులు ప్రభులే అవకాశం ఉన్నందున ప్రజలు విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పాటించవలనని మరియు ఆహార పదార్థాలు వేడివేడిగా ఉన్నాయి తీసుకొని బయట లభించే రోడ్డుపైన లభించే తినుబండారాలు శీతల పానీయాలకు దూరంగా ఉండాలని తెలియపరిచారు మురికి కాలువల శుభ్రంగా ఉంచుకోవాలని లేనిచో దోమల అభివృద్ధి చెంది దోమ కాటు వలన అనేక రకాల జ్వరాలు ఫైలేరియా




మలేరియా డెంగ్యూ చికెన్ గనియ మొదలగు వ్యాధులు వస్తాయని తెలియపరచి వాటి నివారణ గురించి తెలియపరిచినారు డాక్టర్ కాంచన స్త్రీలకు సంబంధించిన వ్యాధుల పైన అవగాహన కల్పించి తదుపరి అక్కడికి వచ్చిన మండల శాఖ అధికారులకు రాజకీయ నాయకులకు కార్యాలయ సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఆయుష్ మందులను ముఖ్య అతిథి మతి రాజేశ్వరి చంద్రమౌళి మండల పరిషత్ అధ్యక్షురాలు మరొక అతిథి శ్రీనివాస రావు మండల పరిషత్ అభివృద్ధి అధికారి చేత పంపిణీ చేయడం జరిగింది ఈ వైద్య శిబిరంలో శిబిరంలో 141మందికి సేవలు అందించినట్టు డాక్టర్ ఆర్ శ్రీనివాస్ డాక్టర్ కాంచన తెలియపరిచారు రమేష్. వెంకటరమణ యోగా టీచర్లు యోగా యొక్క ప్రాముఖ్యత తెలియపరచి ప్రాణయామము ధ్యానము యోగా చేయించడం జరిగింది
ఈ కార్యక్రమంలో మండల శాఖ అధికారులు కే ఎల్ నరసింహారావు మండల విద్యాశాఖ అధికారి రమాదేవి ఐసిడిఎస్ సూపర్వైజర్లు పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాసరావు నరసింహారావు మండల ఎంపీటీసీలు రాజకీయ నాయకులు ఉషారాణి పిహెచ్ఎన్ . ఎస్ కే జిలాని ఎంఎన్ఓ సిబ్బంది లక్ష్మీనారాయణ పాల్గొన్నారు

# నేడే మద్దిరేవుల మారెమ్మ దేవత 8వ వార్షికోత్సవ వేడుకలు



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ , జూలై 10**
మండలంలోని మద్దిరేవుల గ్రామం వంకగడ్డ రాచపల్లి సమీపంలో వెలసిన శ్రీ శ్రీ మారెమ్మ దేవత 8వ వార్షికోత్సవం ను ఈ నెల 11న అనగా నేడుశనివారం ఆలయ కమిటీ నిర్వహకులు, గ్రామస్తులు, భక్తుల నడుమ ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు మద్దిరేవుల ఓబుల్ సుబ్బారెడ్డి, మద్దిరేవుల సురేంద్రనాథ రెడ్డి, మద్దిరేవుల రఘునాథ రెడ్డి,



మద్దిరేవుల రమేష్ రెడ్డి, మద్దిరేవుల శంకర్ రెడ్డి, మద్దిరేవుల నరసింహ రెడ్డి, మద్దిరేవుల సంజీవరెడ్డి, మద్దిరేవుల అశోక్ రెడ్డి లు తెలిపారు. కుర్నూతల అగ్రహారం కి చెందిన వెంకట్ నారాయణ శాస్త్రి ఆధ్వర్యంలో ఉదయం వార్షికోత్సవ పూజలు, హోమం, ఉంజల్ సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. మధ్యాహ్నం భక్తులకు దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.
ఈ కార్యక్రమానికి మండలంలోని భక్తులు, మహిళలు, గ్రామస్తులు హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ నిర్వహాలు తెలిపారు. గురువారం మారెమ్మ దేవత అమ్మ వారి ఆలయం కు వెళ్లే రోడ్ మార్గం తో పాటు, ఆలయ చుట్టూ ప్రక్కల ఉండే పరిసరాలను భక్తుల సౌకర్యార్థం ముందస్తుగా ఏర్పాట్లు చేయడం జరిగిందని కమిటీ నిర్వహకులు తెలిపారు. ఆలయమును సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఈ కార్యామనికి లక్కీరెడ్డిపల్లి ఏంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మద్దిరేవుల చిన్న రంగా రెడ్డి,దిలీప్ రెడ్డి, రాము రెడ్డి, మదన్ మోహన్ రాజు, సుబ్బరాజు, శ్రీనివాసులు, చక్రపాణి రెడ్డి, జగదీష్, భాస్కహార్ రెడ్డి, చెన్న కృష్ణారెడ్డి, మద్దిరేవుల హరినాథ రెడ్డి, నాగేంద్ర, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.